# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి


ఆదివారం 05, మార్చి 2023 16 పేజీలు




## సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకం

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి





# పేద గిరిజనులందరికీ పోడు పట్టాలు

కెసిఆర్ ఎత్తుకు ప్రతిపక్షాలు చిత్తు

మానవత్వానికే పెద్దపీట

17 ఏళ్ళ దాటాక నెరవేరబోతున్న కల

త్వరలో పంపిణీ కార్యక్రమం

ప్రింటింగ్ దశలో సర్టిఫికెట్లు

గిరిజన గూడాల్లో సంబరాలు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ

పోడు పట్టాల జారీలో తెలంగాణా ముఖ్యమంత్రి కెసిఆర్ తన ఉదారతను చాటుకున్నారు. చట్టంతో పాటుగా మానవత్వానికీ ఆయన ప్రాధాన్య తనిచ్చి.,అందులోని "కటాఫ్‌డేట్" ని దాటీ "సమస్త పోడు గిరిజన కుటుంబాలకూ తాజా పట్టాల జారీ పథకంలో పెద్ద పీట వేయడం" ముదావహం. దరఖాస్తు పెట్టుకున్న వారిలో 90శాతానికి పైగా లబ్ధిదారులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపేసింది. ఒకరకంగా ఇది చారిత్రాత్మక నిర్ణయంగా చెప్పకతప్పదు. మొన్నటిదాకా ప్రతిష్ఠంభన నెలకొన్న విషయం తెలిసిందే. జాతీయ అటవీహక్కుల చట్టం-2006 చెప్పినట్లు "డిశెంబర్-13" వ తేదీకి ముందు.,గిరిజనులైతే రెండు తరాలూ.,గిరిజనేతరులైతే మూడు తరాలపాటు అడవుల్లో పోడు వ్యవసాయం చేస్తూ జీవిస్తుంటే, వారికి మాత్రమే ఈ అర్హత దక్కుతుందని.,అందువల్ల ప్రస్తుత పోడు పట్టాల ఎంపిక కూడా ఈ నిబంధనలకనుగుణంగానే

2 లో..



నడిగూడెం, ప్రభాతవార్త : ప్రజల సంక్షేమం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. వ్యవసాయిక దేశం కావడంతో రైతుల అభ్యున్నతికై పథకాలు అమలుపరుస్తుంది. ఈ పథకాలతో ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. తద్వారా ఆర్థిక బలోపేతానికి తోడ్పడుతుంది, ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయి. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ఒక్కొక్కటిగా ప్రవేశపెట్టి అమలు చేస్తుంది.

2 లో..



# ఉపాధి అవకాశాలు కల్పించనున్న ఎన్ఎల్ఎం పథకం

50 శాతం సబ్సిడీపై యూనిట్లు

ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి

ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన, ఆయుష్మాన్ భారత్, గ్రామ ఉజ్వల పథకం, ప్రధాన మంత్రి గతిశక్తి, రైలు కేశల్ వికాస్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, ఆత్మ నిర్భర్ నిధి, సహకార మిత్ర పథకం, మిషన్ కర్మయోగి, మిషన్ కోవిడ్ సురక్ష పథకం, జాతీయ ఆహార భద్రతా చట్టం, జాతీయ ఆరోగ్య పరిరక్షణ పథకం, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, సుకన్య సమృద్ధి ఖాతా, ఫేమ్ ఇండియా స్కీమ్, కిసాన్ ఉర్జా సురక్షా ఏవం ఉథాన్ మహా భియాన్ తదితర పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తుంది. ఈ పథకాలతో లక్షలాది మంది ప్రజలు, రైతులకు ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి. పథకాలతో ప్రయోజనం పొందుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి రైతులు, నిరుద్యోగులు, సహకార సంఘాలకు ఆదాయ మార్గాలు కల్పించే నిమిత్తం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్(ఎన్ఎల్ఎం) పథకం ప్రవేశపెట్టింది. కోళ్లు, గొర్రెలు,

## ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త వెలుగులు

మొదటి విడతలో జిల్లాలో స్కూళ్ల ఎంపిక

ముమ్మరంగా సాగుతున్న పనులు

విద్యార్థులకు సకల సౌకర్యాలు

మండలానికి రెండు చొప్పున పాఠశాలల్లో పనులు పూర్తి

శాలిగౌరారం, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని పేదల పిల్లలకు మెరుగైన విద్యను అందించడానికి, ప్రైవేట్ వైపునకు పరుగులు పెడుతున్న విద్యార్థులకు సర్కారు



2లో...

16లో...



## మహిళా దినోత్సవం సందర్భంగా వంద ఆరోగ్య మహిళా కేంద్రాలు ప్రారంభం : మంత్రి హరీశ్‌రావు

## డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు రాలేదని మహిళ ఆత్మహత్యాయత్నం

అనర్హులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇచ్చారని రోడ్డెక్కిన బాధితులు

డ్రాలో అక్రమాలపై విచారణ చేపట్టాలని

మున్సిపల్ చైర్మన్ భార్గవ్ ఆర్డీఓకు ఫిర్యాదు



2లో...

# ఉపాధి అవకాశాలు కల్పించనున్న ఎన్ఎల్ఎం పథకం

**(మొదటి పేజీ తరువాయి..)**

పందుల పెంపకం ఈ పథకం కింద చేసుకోవచ్చు. అన్ని కులాల వారికి ఎన్ఎల్ఎం పథకం వర్తించేలా కేంద్ర ప్రభుత్వం నియమ నిబంధనలు రూపొందించింది. ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు మాంసం, గుడ్లు ఉత్పత్తులు ఈ పథకం కింద చేసుకునే అవకాశం కలుగుతుంది. యూనిట్ విలువను బట్టి 50 శాతం సబ్సిడీ ఇచ్చే విధంగా పథకాన్ని రూపొందించారు. పథకం నియమాల ప్రకారం ఒక్కొక్క యూనిట్ విలువ రూ. 20 లక్షల నుండి కోటి రూపాయల వరకు ఉంటుంది. ఇందులో 50 శాతం సబ్సిడీ ఇవ్వనున్నారు. కోళ్ళు, గొర్రెలు, పందుల పెంపకంతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పశువుల దాణా తయారీకి కూడా యూనిట్లు మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అన్ని కులాల వారు ధరఖాస్తు చేసుకోవచ్చని పశు వైద్య అధికారులు పేర్కొంటున్నారు. యూనిట్ విలువను బట్టి 50 శాతం సబ్సిడీ ఇవ్వనున్నారు. మిగిలిన 50 శాతం బ్యాంకు గ్యారంటీ, రుణ అనుమతి తీసుకోవచ్చు. ధరఖాస్తుదారులకు 2-10 ఎకరాల స్వంత భూమి ఉండాలి. లేని పక్షంలో భూమి ధరఖాస్తుదారుని పేరున లీజుకు తీసుకుని అయినా ఉండాలి. ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలి. పశుసంవర్ధకశాఖ అధికారులు ధరఖాస్తులను పరిశీలించిన అనంతరం లబ్దిదారులను ఎంపిక చేయనున్నారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తులను చేసుకున్న అనంతరం పరిశీలించిన మీదట లబ్దిదారులను ఎంపిక చేస్తారు. ఈ విషయమై పశు వైద్యాధికారులు, సిబ్బంది ఎన్ఎల్ఎం పథకం గురించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఆసక్తి కలిగిన వారికి పథకం గురించి తెలియజేస్తున్నారు.

**పాల ఉత్పత్తి పెంచే లక్ష్యంగా పథకం అమలు: పశు వైద్యాధికారి అఖిల**



పశువుల దాణా, పాల ఉత్పత్తి పెంచడమే లక్ష్యంగా ఎన్ఎల్ఎం పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని నిరుద్యోగులు, రైతులు, సహకార సంఘాల సభ్యులు ఉపయోగించుకోవాలి. 50 శాతం సబ్సిడీపై గొర్రెలు, మేకలు, పశువుల దాణా తయారీ యూనిట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నందున ధరఖాస్తులు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకుని పథకాలను పొందవచ్చన్నారు. 50 శాతం సబ్సిడీ ఉన్నందున ఉత్సాహవంతులైన నిరుద్యోగులు, రైతులు ముందుకు రావాలి.

# పేద గిరిజనులందరికీ పోడు పట్టాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉంటుందంటూ రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతూ వస్తున్న క్రమంలో, ముఖ్యమంత్రి తాజా నిర్ణయంతో పేదలంతా పండుగ చేసుకుంటున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో దాదాపు అందరికీ లబ్ది చేకూరబోతున్నది. ఉదాహరణగా చెప్పుకోవాలంటే అశ్వారావుపేట మండలాన్నే చూద్దాం. ఇక్కడ అప్లయి చేసుకున్న వారి సంఖ్య 4444 కాగా.., ఇందులో 3000 మంది గిరిజనులు పోడు పట్టాలకు అర్హత సాధించారు. 9000 ఎకరాల భూమిని వారికి త్వరలో సాగుభూమిగా అందనున్నది. ఇదే విధంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల్లోనూ..,సర్కార్ తన పెద్దమనసుని చూపింది. నిజానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుగా చెప్పినట్లు., ఫిబ్రవరి నెల చివరికల్లా సర్టిఫికెట్లు ఇచ్చేస్తామన్నారు కానీ, "ఫైనల్ వెరిఫికేషన్-ప్రింటింగ్-న్యాయపరమైన అంశాలు" వంటి వాటివల్ల కాస్త ఆలస్యమవుతున్నా..,మరికొద్దిరోజుల్లోనూ పెద్దఎత్తున ప్రభుత్వం పోడు పట్టాల జారీకి యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తున్నది.

**17 ఏళ్ళు దాటాక నెరవేరుతున్న కల :**

సాక్షాత్తూ భారత పార్లమెంట్ ఆమోదించిన చట్టం అమలవ్వడానికి కూడా 17 ఏళ్ళు పట్టింది. డిసెంబర్ నెల 13 వతేదీ 2006 కి ముందు ఉన్న వారికి మాత్రమే ఈ లబ్ది వర్తింపచేస్తూ ఫారెస్ట్‌డ్వెల్లర్స్ ఏక్ట్-2006ని ఆమోదించిన విషయం ఎన్నిసార్లు చెప్పుకున్నా అదే విషయం. ఐతే ఎప్పుడైతే ఈ చట్టం అమలులోకి వచ్చిందో.., దీని అర్ధాన్ని తప్పుగా ప్రచారం చేసి, "అడవులు ఎవరు నరికినా ఎప్పుడు నరికినా కేంద్ర ప్రభుత్వం పట్టాలిస్తుంది" అంటూ 2006 తరువాత యదేచ్ఛగా పోడు మొదలైపోయిన విషయం మళ్ళీ చెప్పక్కర్లేదు. అడవుల్ని అడ్డంగా నరికేస్తుంటే ఆనాటి సర్కార్ గడ్డిపువ్వుగించి చూసిందే తప్ప పట్టించుకోలేదు. కావడిగుండ్ల పరిసరాలనుంచి వేలాది ఎకరాల అటవీ సంపదని కూకటివేళ్ళతో పెకలించి, పొరుగున ఉన్న ఆంధ్రా పొగాకు బ్యారన్లకు వంట చెరకుగా తరలించిన ఉదంతాలు నేటికీ మన మస్తిష్కాల్లో వదిలంగా ఉన్నాయి. ఈపర్యవసానంతో అసలైన లబ్దిదారులెవరో.., చట్ట పరిధిలోకి రాని వారెవరో తెలియక అంతా కలగాపులగమై అనిశ్చితి నెలకొని అసలు లక్ష్యమే దెబ్బతిన్నది. చాలా తక్కువమందికి గతంలో పట్టాలిచ్చినప్పటికీ, పేద గిరిజన కుటుంబాల్లో సంపూర్ణవెలుగులు నింపలేదు. ఇందులోని ఫలాలు అందరికీ దక్కడానికీ, జాతీయ చట్టం అక్కరకు రావడానికీ ఇన్నేళ్ళు పట్టిందన్నమాట.

**కెసిఆర్ ఎత్తుకు ప్రతిపక్షాలు చిత్తు :**

ఈ సందర్భంగా ఉన్నమాట ఉన్నట్లే చెప్పుకోవాలి. చట్ట పరిధిలో లబ్దిదారుల ఎంపిక అంటే.., పేద గిరిజనులందరికీ అన్యాయం చేసినట్లే. అందులో సందేహం లేదు. కాబట్టి ముఖ్యమంత్రి కెసిఆర్ మానవత్వానికే పెద్దపీట వేసి.,పోడుని నమ్ముకుని జీవించే బడుగులందరికీ పట్టాలివ్వడానికి పచ్చ జెండా ఊపేశారు. "ఇదెలా ఆమోదం? చట్టం దీన్నెలా ఒప్పుకుంటుంది?" వంటి వితండ వాదాలు చేయడానికి ఏ ప్రతిపక్ష రాజకీయ పార్టీకీ ఇప్పుడు అవకాశం లేదు. వారి గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లే. అటవీఅధికారుల పరిస్థితి కూడా అంతే. నోరెత్తడానికి వీల్లేదు. ఎత్తితే పేద గిరిజనుల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత వెల్లువలా ముంచేస్తుంది. ఏ చట్టమైనా అది సగటు నిరుపేదకు కాస్త అన్నం పెట్టేదిగా ఉండాలనే డార్విన్ సిద్ధాంతాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోక తప్పదు. ఇది సందర్భం కాదుగానీ.., అయినా ఒక మాట. జాతీయ అటవీహక్కుల చట్టం-2006 లోని ఛాప్టర్-4లో "లబ్దిదారుల ఎంపికలో ఏదేని లోపాలు జరిగితే., అందుకు బాధ్యులైన అటవీ అధికారులను దోషిగా పరిగణించి (డీమ్‌టుబిగిల్టీ ఆఫ్ ఏన్ అఫెన్స్) వారికి రూ. 1000 దాకా జరిమానావిధించబడునని చెప్పడాన్నికూడా మనం చూశాం.

# ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త వెలుగులు

**(మొదటి పేజీ తరువాయి..)**

బడులపై మక్కువ కల్పించేలా కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా సర్కారు బడులను తీర్చిదిద్దాలని భావించి మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. తరగతి గదులకు మరమ్మత్తులు, తాగునీరు, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్ల, ప్రహరీల నిర్మాణం వంటి తదితర పనులతో పాఠశాలల్లో మౌళిక వసతులు మెరుగుపడుతున్నాయి. ఇందులో భాగంగా జిల్లాలో 1493 పాఠశాలలు ఉండగా మొదటి విడతలో 517 స్కూళ్లను ఎంపిక చేశారు. ఆయా పాఠశాలల్లో మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు అధికారికంగా మండలానికి రెండు పాఠశాలల్లో పనులకు శంఖుస్థాపన చేయడంతో పాటు నిధుల మంజూరు, విడుదల చేసి శరవేగంగా అభివృద్ధి పనులు చేయిస్తున్నారు. మొదటి విడతలో మండలానికో రెండు పాఠశాలలను ఎంపిక చేసి ఆదర్శ పాఠశాలలుగా ప్రకటించి పనులు పూర్తి చేశారు. విద్యాశాఖలో డిఈవో మొదలుకుని జిల్లా కోఆర్డినేటర్లు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, యాజమాన్య కమిటీ చైర్మన్లు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు భాగస్వాములవుతున్నారు. పనులు పూర్తి అయిన పాఠశాలల్లో రంగులు వేస్తుండడంతో అద్దంలా మెరుస్తున్నాయి. పనుల నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటి వరకు 23 స్కూల్స్ ప్రారంభించారు. ఇందులో భాగంగా శాలిగౌరారం మండలంలోని ఇటుకుల పహాడ్ ప్రభుత్వ పాఠశాల ఎంపికైంది. ఈ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు సుమారు 120 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు మాచర్ల యాదయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, కృష్ణమూర్తి, శ్రీనివాస్, సృజనలు విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో చిత్రాలు, పటాలు, ఇతర సామాగ్రితో విద్యాబోధన చేస్తున్నారు. మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా ఈ పాఠశాలను ఎంపిక చేసింది. రూ. 12 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో పాఠశాలలో అభివృద్ధి పనులతో పాటు మరమ్మత్తులు, మౌళిక వసతులు కల్పిస్తున్నారు. ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లతో పాటు పనులు ప్రారంభించింది. విద్యార్థులు తరగతి గదుల్లో ప్రత్యేకమైన కుర్చీలను ఏర్పాటు చేస్తున్నారు. రూ. 46 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. అన్ని రకాల పనులు పూర్తి కాగానే పాఠశాల రూపు రేఖలు పూర్తిగా మారిపోయాయి. ఈ నిర్మాణాలతో గ్రామస్తులతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పిల్లలకు అర్ధమయ్యే బోధనలు: మాచర్ల యాదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు**



పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా ఇంగ్లీష్ బోధన చేస్తున్నాం. పాఠశాలలో అన్ని రకాల అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ఏ ఏ పనులు అవసరమో గుర్తించి వాటికి ప్రాధాన్యతనిచ్చాం.

**పాఠశాలతోనే గ్రామానికి గుర్తింపు: అంబటి రమేష్, ఎస్ఎంసి చైర్మన్**

రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలను ఎంపిక చేసింది. దీంతో గ్రామానికి ప్రత్యేక గుర్తింపు వస్తున్నది.



విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఈ పనులను ప్రతి రోజు పరిశీలిస్తున్నాం.

# సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్రే కీలకం

**నల్లగొండ టౌన్, మార్చి 4 ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా టిఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విధి, విధానాలతో పాటు నిధులు విడుదల చేసేది రాష్ట్ర ప్రభుత్వమే అయినప్పటికీ ఆచరణలో అమలు చేసేది ప్రభుత్వ ఉద్యోగులేనని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజున యావత్ భారతదేశంలోనే రోడల్ మోడల్‌గా నిలిచిందంటే అందులో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ప్రధానంగా ఉందని ఆయన ప్రశంసించారు. ప్రజల మదిలో తెలంగాణ పదాన్ని ఒక శ్వాసగా మార్చింది టిఎన్‌జీవోలేనని ఆయన కొనియాడారు. 75 సంవత్సరాలుగా తెలంగాణ అస్థిత్వాన్ని నిలబెట్టిన ఘనత కూడా టిఎన్‌జీవోస్‌కే దక్కిందన్నారు. ప్రభుత్వ విజయాల వెనుక ఉద్యోగుల పాత్ర ఉంది అనడానికి సంచలనాల విజయాలు నమోదు చేసుకుంటూ యావత్ భారతదేశానికి అభివృద్ధి నమూనా అందించిన తెలంగాణ రాష్ట్రం ఒక తార్కాణంగా ఆయన అభివర్ణించారు. సీఎం కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెచ్చిందన్నారు. పట్టణాలకే ఆ మార్పులు పరిమితం చేయకుండా చివరి అంచు వరకు తీసుకుపోవడంలో ఉద్యోగులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. మోదీ మాయాజాలం బట్టబయలైందన్నారు. అనుచరులకు ప్రభుత్వ సొమ్ము రూ. 19 లక్షల కోట్లు దారాదత్తం చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. సంపద సృష్టించాలి పేదలకు పంచాలి అన్నదే ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, టిఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, జిల్లా అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కాంచనపల్లి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు రాలేదని మహిళ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం

**మిర్యాలగూడ క్రైం, మార్చి 4 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మున్సిపాలిటీలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లకు చేపట్టిన డ్రాలో ఉన్నోళ్లకే ఇండ్లు వచ్చాయని..ఏళ్లుగా అద్దె ఇండ్లలో ఉంటున్న తమకు అన్యాయం చేశారని పలు వార్డులతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన బాధితులు శనివారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట భారీగా చేరుకొని అనర్హులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇచ్చారని ఆరోపిస్తూ శనివారం పెద్ద సంఖ్యలో బాధితులు రోడ్డెక్కి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ పట్టణంలో మొత్తం 560 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను 48 వార్డులకు పంచడం అన్యాయమని, ఇప్పటికే డ్రాలో ఇల్లు వచ్చిన వారికి గతంలో ఇందిరమ్మ ఇండ్లు రాగా వాటిని అమ్ముకున్నారని పొలాలు, సొంత ఇండ్లు ఉన్నాయన్నారు. ఎన్నో పర్యాయాలు దరఖాస్తులు పెట్టుకున్న లబ్ది చేకూరలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులందరికి ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులకు కెవిపిఎస్ నేత రెముడాల పరుశురాములు, ఎంసిపిఐ నేత వస్కుల మట్టయ్య, బిజెపి నాయకులు, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు పోలగాని వెంకటేష్‌గౌడ్ సహ ఇతర నాయకులు బాధితులకు మద్దతు తెలిపారు. ఆందోళన కొనసాగుతున్న క్రమంలో 29వ వార్డుకు చెందిన వల్లపు భాగ్యలక్ష్మి అర్హుల జాబితాలో తన పేరు ఉన్న తనకు ఎటువంటి ఇల్లు లేకున్నా తమకు డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు రాలేదని..వంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. అప్రమత్తమైన పోలీసులు అమెను పోలీసులు ఆసుపత్రికి తరలించారు. దీంతో ఆర్డీఓ కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అప్రమత్తమైన పోలీసులు ఆందోళన చేస్తున్న బాధితులకు సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. కాగా 36వ వార్డులో వచ్చిన 24 ఇండ్లలో లబ్దిదారులకు పొలాలు, ఇండ్లు ఉన్నాయని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. బాధితులు, ఇతర ప్రతిపక్షనేతలతో అర్హులందరికి డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇవ్వాలని సదరు మున్సిపల్ చైర్మన్ ఇంచార్జి తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

# ఉపాధి హామీ కూలీలపై తేనెటీగల దాడి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

ఉపాధి హామీ కూలీలపై తేనెటీగల దాడి చేసిన సంఘటన పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేయుచున్న కూలీలపై ఆకస్మికంగా తేనెటీగలు దాడి చేయగా సుమారు 20 మందికి గాయాలు కావడంతో వెంటనే 108 వాహనం ద్వారా భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతుండగా భువనగిరి శాసనసభ్యులు జరిగిన సంఘటన తెలుసుకుని ఏరియా ఆసుపత్రికి వెళ్లి తేనెటీగల దాడిలో గాయపడిన వారిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు.

# ఇంటింటికి తెదేపాను విజయవంతం చేయాలి

**కోదాడ రూరల్, మార్చి 4 ప్రభాతవార్త**

ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్ అన్నారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి పార్టీ శ్రేణులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో గ్రామ గ్రామాన క్యాడర్‌ను సమన్వయం చేసుకుంటూ గడప గడపకు నాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి, బడుగు బలహీన వర్గాలకు మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలందరికీ వివరించాలన్నారు. నాడు చంద్రబాబునాయుడు విజన్‌తోనే తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రంగా అవతరించిందన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం నినాదంతో ఆవిర్భవించిన




తెలుగుదేశం పార్టీ జెండా కింద ఎంతో మందికి రాజకీయంగా అవకాశం ఇచ్చిందని, ప్రజల్లో పార్టీపై నేటికీ పూర్తి నమ్మకం ఉందన్నారు. గత 19 సంవత్సరాలుగా పార్టీ అధికారంలో లేనప్పటికీ నాయకులు తమ స్వార్థం కోసం పార్టీని వీడారే తప్ప నిజమైన కార్యకర్తలు ఇంకా టిడిపిలోనే ఉన్నారన్నారు. కోదాడలో టిడిపి బలంగా ఉందన్నారు. అత్యధికంగా సభ్యత్వాలు చేర్పించాలన్నారు. కోదాడలో గతంలో ఎన్నడూ లేనంతగా గంజాయి, మట్టి, ఇసుక, లిక్కర్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్ది చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. కోదాడ నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్‌గా నియామకమైన ఒరుగంటి ప్రభాకర్ ను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు బయ్యా నారాయణ, చిలుకూరు మండల కన్వీనర్ సాతులూరి గురవయ్య, నడిగూడెం కన్వీనర్ గుండు నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి జనపనేని కృష్ణారావు, కొల్లు నర్సయ్య, వేమూరి సురేష్, మైకు నాగులు, వట్టికూటి సైదులు, జనార్ధన్‌రెడ్డి, డాక్టర్ శంకర్, గురవయ్య, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ విధానంపై అవగాహన సదస్సు

**మునగాల, మార్చి 4 ప్రభాతవార్త**



కోదాడ డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, జివికె సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్థానిక మోడల్ స్కూల్‌లో నడిగూడెం, మోతె, మునగాల, కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్లకు చెందిన వాహన డ్రైవర్లు, ప్రైవేట్ వాహనాల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రమాదాలకు గురైనా, శ్వాస పీల్చుకోలేకుండా గుండె ఆగిపోయిన సందర్భాల్లో అప్పటికప్పుడు సిపిఆర్ చేయు విధానంపై వారికి అవగాహన కల్పించారు. సిబ్బంది శ్రద్ధతో నేర్చుకుని నైపుణ్యంగా పనిచేయాలని, అదే విధంగా భాద్యత గల పౌరులు కూడా ఈ పద్దతి ద్వారా ప్రమాదాల్లో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చుని డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, జివికె సంస్థ విభాగం డాక్టర్ మధుసూదన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ విభాగం డిఎస్పీ చంద్రభాను, సీఐలు ఆంజనేయులు, పిఎన్‌డి ప్రసాద్, ఎస్ఐలు లోకేష్, నాగభూషణం, ఏడుకొండలు, సాయిప్రశాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీవోఈ ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు

**నడిగూడెం, మార్చి 4 ప్రభాతవార్త**

2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో(సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలల్లో) ప్రవేశానికి గాను సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ప్రవేశ పరీక్షను ఈ నెల 5న స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. 504 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్, మంచినీరు, ద్యుయల్ డెస్కుల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఓఎంఆర్



పద్ధతిలో ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో పరీక్షకు హాజరు కావాలన్నారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించమన్నారు. హాల్ టిక్కెట్‌లను తీసుకుని విద్యార్థులు పరీక్షకు హాజరు కావాలన్నారు. పరీక్షా కేంద్రం 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీసేందుకే స్వపరిపాలనా దినోత్సవాలు

**మునగాల, మార్చి 4 ప్రభాతవార్త**



విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు స్వపరిపాలనా దినోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఎన్. నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నర్సింహులగూడెం ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను భోదించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా ప్రణాళికాబద్దంగా చదివి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, హరికృష్ణ, కరుణ, ప్రకాష్, శ్రీకాంత్, ఇందిరమ్మ, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటి కోసం అల్లాడుతున్న గ్రామస్తులు

**అనంతగిరి, మార్చి 4 ప్రభాతవార్త**


మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలోని 3,4 వార్డులలో గ్రామపంచాయితీ నీరు రాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సదరు వార్డు ప్రజల ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ గత 10 రోజుల నుండి నీరు రాకపోవడంతో అవస్థలు పడుతున్నామని, చుట్టుపక్కల ఎక్కడా కూడా బోరింగ్ లేకపోవడంతో నీటి కోసం అరిగోసలు పడుతున్నామన్నారు. అసలే వేసవి కాలంల కావడంతో నీటి వాడకం ఎక్కువగా ఉండడం, పశువులకు నీళ్ల పెట్టడానికి కూడా నీళ్ల దొరకని పరిస్థితి ఉందన్నారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేపట్టి నీటిని విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి సుభాని మాట్లాడుతూ డ్రైనేజి నుండి



దుర్వాసన వెదజల్లుతున్నా పాలకులు, అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఇదిలా ఉంటే గ్రామంలో నీటి కోసం వేసినటువంటి మిషన్ భగీరథకు లింకు చేసి నీటిని విడుదల చేసిన పైపులు ఎక్కడికక్కడ పగిలిపోతున్నాయని, అందుకే కొన్ని వార్డుల్లో నీరు వస్తున్నా మరికొన్ని వార్డులలో నీరు అందడం లేదని తెలుస్తుంది.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

**వలిగొండ ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మండలాలలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రావుల యాదిరెడ్డికి రూ.14వేల చెక్ మంజూరి కాగా శనివారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దంతూరి నరేష్, వార్డు మెంబర్ కొనపురి శ్రీశైలం, స్వామి, చంద్రయ్య, రావుల మల్లారెడ్డి, దంతూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని నాగారం గ్రామానికి చెందిన గోళ్ల చంద్రమ్మకు రూ.26 వేలు, రాచకొండ మల్లయ్యకు 32వేలు, ఆలగుంట్ల వసంతకు 20వేలు, పర్వతం మమతకు 24వేలు చెక్కులను సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరి కాగా శనివారం బీఆర్ఎస గ్రామ శాఖ అధ్యక్షులు బబర్ల నాగార్జున లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.సలీం, మైసాల్ల సత్యం, వంగాలు శ్రీనివాస్, బోడిగి చందు, ఎండి.కలీం, గొళ్ల వెంకటేష్, పాలేర్ల మహేష్, గోళ్ల అరుణ్, తుర్కపల్లి వేణ/, పావిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు

**కోదాడ టౌన్, మార్చి 4 ప్రభాతవార్త**



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో బిటెక్ విద్యార్థినిలకు క్లౌడ్ కంప్యూటింగ్, డాటా అనలిటిక్స్ అనే అంశాలపై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ తెలిపారు. టాస్క్ నిపుణులు ఇ. నరేంద్ర విద్యార్థినిలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించుకునే నైపుణ్యాలను మెళకువలను విద్యార్థులకు భోదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్, అకడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. నాగార్జునరావు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రతిభ చాటాలి

**నడిగూడెం, మార్చి 4 ప్రభాతవార్త**



ఫుట్‌బాల్ క్రీడలో ప్రతిభ కనబర్చిన కావేరి అనే విద్యార్థినికి ఐశ్వర్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రూ. 2 వేలు నగదు ప్రోత్సాహకాన్ని శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాహకులు బాణాల నాగరాజు అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకే నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. బాలికలు కూడా క్రీడల్లో ప్రతిభను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

**నూతనకల్, మార్చి 4, ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు వాటిని నిజం చేసినప్పుడే అంబేద్కర్ కన్న కలలు నిజయం అవుతాయని తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నేపర్తి జ్ఞానసుందర్ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో రోజురోజుకి విద్యార్థుల సంఖ్య పడిపోతున్న క్రమంలో ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకుని జిల్లాలోనే ఒక ఉన్నత పాఠశాలగా తీర్చి దిద్దడం ఎంతో అభినందనీయం అన్నారు. పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు, 101 పరీక్ష ప్యాడ్‌లను అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**తుంగతుర్తి, మార్చి 4, ప్రభాతవార్త:**



విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు అన్నపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. శనివారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాలలో 10వ తరగతి చదువు తున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు త్వరలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు సంసిద్ధులు కావాలని అన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించేందుకు చదు వును కష్టపడి ఇష్టపడి చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. యాకయ్య, సంధ్యారాణితో పాటు ఉపాధ్యాయులు బాస్కర్, శ్రీనివాస్, సుమతితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ప్రజలను దోచుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**కోదాడ రూరల్, మార్చి 4 ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యం అవసరాలతో పాటు పలు చార్జీలు పెంచుతూ పేద ప్రజలను నిలువునా దోచుకుంటున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, ఆర్టీసి, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుతూ సాధారణ ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్నాయన్నారు. ఈ రెండు ప్రభుత్వాలు ఒకరిపై మరొకరు ఆరోపణలు, విమర్శలు చేసుకుంటూ డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలకు తగిన బుద్ధి చెబుతారన్నారు.

## అక్రమ గంజాయి నిల్వ కేసులో పరారీలో ఉన్న వ్యక్తి అరెస్టు

**నల్లగొండ టౌన్, మార్చి 4 ప్రభాతవార్త**

నకిరేకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాటికల్ గ్రామ శివారులో శుక్రవారం అక్రమ గంజాయి నిల్వ ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు కొండ తేజ్‌కుమార్‌ను పోలీసులు అరెస్టు చేయగా రెండవ వ్యక్తి పరారీ అయిన వ్యక్తి పెద్దగోని చంద్రశేఖర్‌ను శనివారం అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

# సీఎం కేసీఆర్ కృషితోటే రాష్ట్రం సమగ్రా అభివృద్ధి

### ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్

**తుంగతుర్తి, మార్చి 4, ప్రభాతవార్త:**






తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితోటే దేశంలో రాష్ట్రం సుస్థిర అభివృద్ధి సాధించిందని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావుతో కలిసి 65 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన పలు పనులను ప్రారంభించి మాట్లాడారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో వ్యవసాయం, విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాదాన్యం కల్పిస్తూ అన్ని వర్గాల మన్ననలు అందుకుంటూ అభివృద్ధి ప్రదాతగా నిలిచారని అన్నారు. అనంతరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. గతంలో ప్రాంతంలో కక్షలు హత్య రాజకీయాలు ఉండేవని ప్రస్తుతం 2014 నుండి నియోజకవర్గం ఎక్కడ గొడవలు కొట్లాటలు లేకుండా ప్రశాంతంగా ఉందని అన్నారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జ పూలమ్మ, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎస్‌ప రజాక్, మద్దిరాల జడ్పీటీసీ సురాంబ, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాడికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ మహేందర్, గ్రామశాఖ అధ్యక్షులు గుణగంటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలి

**ఆత్మకూర్ఎస్, మార్చి 4, ప్రభాతవార్త:**



బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని జన సేనా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుల్ల జనార్దన్ యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కందగట్ల గ్రామంలో ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి వారు మాట్లాడారు. మన ఊరు మన కార్యక్రవిమానికి బడ్జెట్ పెంచాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రబుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రభుత్వ విద్యపై ప్రజలకు నమ్మకం కలగాలంటే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను నింపాలి. పర్యవేక్షక పోస్టులైన రెగ్యులర్ ఎంఈఓ, డీఈఓ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ జిల్లా అద్యక్షులు కోల కరుణాకర్, ముదిరాజ్, ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు మమత, చౌదరి రెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కుంభకోణంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### మల్లెపాక సాయిబాబు

**తుంగతుర్తి, మార్చి 4, ప్రభాతవార్త:**

తుంగతుర్తి నియోజకవర్గంలో ఐకేపీ కేంద్రాల ద్వారా, పీఎసీఎస్ సెంటర్ల దార్వా రైస్ మిల్లర్లు బారీ కుంబకోణానికి పాల్పడ్డా వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపాక సాయిబాబా అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కుంబకోణంలో ప్రధాన పాత్రదారి సంతోష్ రైస్ ఇండస్ట్రీస్ యజమాని పాత్ర ఉందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అండతో కుంబకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు. కుంభకోణానికి కారణమైన రైస్ మిల్‌ని వెంటనే సీజ్ చేసి ప్రభుత్వ సొమ్మును జప్తు చేసి మిల్లు ఓనర్‌పై, సహకరించిన అధికారులపై పీడీ ఆక్ట్ కేసు పెట్టి అరెస్టు చేయాలన్నారు. నియోజకవర్గంలోకి రైతుల వద్ద తరుగు పేరుతో ఒక బస్తాకి ఐదు, ఆరు కేజీలు వడ్లు అక్రమ వసూలు చేసి రాజకీయ నాయకులు జేబులు నింపుతున్నారన్నారు. నియోజకవర్గంలో ఉన్న ఇసుకను, మట్టిని, భూ కబ్జాలే కాకుండా పేద రైతుల కష్టాన్ని టీఆర్ఎస్ పార్టీ ముసుగులో దోచుకుంటున్నారని ఆరోపించారు. వారిని గుర్తించి బాద్యులపై చర్యలు తీసుకోనట్లయితే బారతీయ జనతా పార్టీ తరపున పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్, ఉపాధ్యక్షులు కత్తుల నరేష్, ఎంపీటీసీ ఉప్పల పద్మ లింగయ్య, అంబటి రమేష్, నారాయణదాసు, నాగరాజు, మధు, లక్ష్మణ్, సందీప్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**ఆత్మకూర్ఎస్, మార్చి 4, ప్రభాతవార్త:**



ప్రాథమికోన్నత పాఠశాల నసీంపేట యందు శనివారం స్థానిక స్వపరి పాలన దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజాప్రతినిధులుగా విధులను సమర్ధవంతంగా నిర్వ హించారు. జిల్లా కలెక్టర్‌గా బీ. రాఘవి, డీఈఓగా పి. శ్రీజ, ఎంపీడీఓగా అక్షయ, ఎంఈఓగా కార్తికి, సర్పంచ్‌గా అను, ఎస్ఎంసీ చైర్మన్ అంజలి, ప్రధానోపాధ్యాయులుగా అనూష, విధులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ములకపల్లి రవి, ఎస్ఎంసీ చైర్మన్ సాకాని సువర్ణ, ప్రధానోపాధ్యాయులు బి. ఏమేలియా, ఉపాధ్యయులు జి. హైమావతి, శోభ, డి. రఘుపతి, వెంకటయ్య, సుదీర్, జ్యోతి పాల్గొన్నారు.

## ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి

**ఆత్మకూర్ఎస్, మార్చి 4, ప్రభాతవార్త:**




పదవ తరగతి విద్యార్థులు వచ్చే వార్షిక పరీక్షల్లో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని ఎంఈఓ దారసింగ్ కోరారు. శనివారం మండల పరిధిలోని ఏపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నూతన ప్రశ్నాపత్రం విద్యార్థులకు చేపట్టిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పరీక్షలు సమయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, జాన్ పాషా, ఎస్ఎంసీ చైర్మన్‌ల సంఘం మండల అద్యక్షులు వెంకన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**పెన్‌పహాడ్, మార్చి 4, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అన్నారం స్థానిక అక్షర కాన్సెప్ట్ స్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాడెంట్ ఎగ్గడి నాగయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ నాగయ్య, ప్రతిబ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మీసాల నాగయ్య, ముత్తినేని శ్రీనివాస్, చెరుకుపల్లి రమేష్, బెల్లంకొండ మధు, తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*నాంపల్లి, మార్చి 4 (ప్రభాతవార్త)*

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. సభ ప్రారంభం నుండి వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన మూడు నెలల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. విద్యుత్‌శాఖ అధికారుల పనితీరును నిరసిస్తూ ట్రాన్స్‌కో ఏఈని నిలదీశారు. గ్రామాల్లో విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండడం లేదని, ఫోన్ చేస్తే కనీసం స్పందించడం లేదని, గ్రామాల్లో కరెంట్ స్తంభాలు నాటే విషయంలో సర్పంచ్‌లకు కనీస సమాచారం చెప్పకుండా అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ఊరు - మన బడి ప్రణాళికలో




ఎంపిక చేసిన పాఠశాలల్లోనే లేకుండా మిగతా గ్రామాల పాఠశాలల్లో కూడా నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని పలువురు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపిపి మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారు. సమావేశానికి వచ్చేటప్పుడు పూర్తి నివేదికలతో రావాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని ఎటువంటి ఇబ్బంది లకు ప్రజలు లోనుకుండా చూసుకోవాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధి కారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శేషుకుమార్, తహసీల్దార్ లాల్ బహదూర్, వైద్యులు సయ్యద్ ఇక్బాల్, ఎంఈవో గురువారావు, ఆర్‌అండ్‌బి ఏఈ సతీష్‌రెడ్డి, ఇరిగేషన్ డీఈ జానునాయక్, ఏఈ రామచంద్రం, ఉద్యానవన అధికారి శ్వేత, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం

*మర్రిగూడ, మార్చి 4 (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు భోదించిన తీరు ఆకట్టుకుంది. పలువురు విద్యార్థులు ప్రజాప్రతినిధులు, అధికారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐతగోని పాండుగౌడ్, ఉపాధ్యాయులు జాజుల రామకృష్ణ, మోర యాదయ్య, రాజ్యలక్ష్మి, మౌనిక, స్వాతి, ప్రేమలత, రాఘవేందర్, బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫాసిజాన్ని ఎదుర్కోవాలంటే ప్రగతిశీల శక్తులు ఐక్యం కావాలి

*నల్లగొండ టౌన్, మార్చి 4 (ప్రభాతవార్త)*

ప్రమాదంలో ఉన్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేడు ప్రగతిశీల శక్తులపై ఎంతైనా ఉన్నదని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక రత్న ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పిడిఎస్‌యు ఉమ్మడి నల్లగొండ జిల్లా పూర్వ విద్యార్థుల సమ్మేళనం చింతమళ్ల గురుజి, రంగారెడ్డి, మట్టారెడ్డిల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామిక, లౌకిక పరిరక్షణకై నిలబడదామన్నారరకు. నేడు దేశవ్యాప్తంగా ఫాసిస్టు మతోన్మాద భౌతిక, మానసిక దాడులకు వ్యతిరేకంగా ప్రగతిశీల శక్తులు ఐక్యమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో తమ భావాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. ఇటీవల కాలంలో మనోభావాలు దెబ్బతింటున్నాయనే నెపంతో భావప్రకటన స్వేచ్ఛపై, తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న వ్యక్తులపై, శక్తులపై భౌతిక దాడులకు పూనుకోవడం భారత లౌకికవాదాన్ని




అపహాస్యం చేయడమేనన్నారు. నూతన జాతీయ విద్యా విధానం - 2020, తక్షశిల మిషన్, నలంద మిషన్ పేర్లతో తిరోగమనవాద, ఛాందసవాద భావజాలాన్ని విద్యార్థుల పసి హృదయాలపై ఎక్కించే ప్రయత్నం చేయడాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. దేశ సంపద కార్పోరేట్ వర్గాల చేతుల్లోకి వెళ్లడం దేశ ప్రజల, ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకు పెద్ద అంతరాయమన్నారు. పాఠ్యాంశాలలో సమానత్వం, ప్రజాస్వామిక పాఠాలు లోపించడం మూలంగానే స్త్రీలపై దాడులు, విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. పాఠ్య ప్రణాళికను మరింత ప్రజాస్వామ్య స్ఫూర్తితో భారత రాజ్యాంగం, లౌకిక విలువల వెలుగులో తయారు చేయాల్సిన తక్షణ అవసరం విద్యావేత్తలపై ఉందన్నారు. ముందుగా విద్యార్థి ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులను స్మరిస్తూ పూర్వ విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం సంతాప తీర్మానాన్ని పిడిఎస్‌యు పూర్వ రాష్ట్ర నాయకులు గూడూరు జానకిరామిరెడ్డి ప్రవేశపెట్టి అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ రేగటి గురవారెడ్డి, పన్నాల గోపాల్‌రెడ్డి, పర్వతాలు, ఏడుకొండలు, గోనారెడ్డి, అంజిరెడ్డి, పలస యాదగిరి, యమట్లారెడ్డి, ఇందూరు సాగర్, నూనె సురేష్, పల్లెబోయిన జానీ, పోలేబోయిన కిరణ్, జ్వాలా, ఆశాజ్యోతి, ఉపేంద్ర, సృజన, తోట నర్సింహాచారి, బివి చారి, భద్రయ్య, పూలన్, విద్యాసాగర్, అంజయ్య, సత్తిరెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ సంస్కృతిని కాపాడుదాం

*నల్లగొండ టౌన్, మార్చి 4 (ప్రభాతవార్త)*




ప్రస్తుతం మారుతున్న సమాజంలో సాంస్కృతిక కళలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎన్‌జి కళాశాల మైదానంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాటం, ముగ్గులు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామీణ కళలు మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడతాయన్నారు. నేటి ఆధునిక కాలంలో గ్రామీణ కళలు అంతరించిపోయే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ వీటి పట్ల అవగాహన పొందాలన్నారు. ఏ రంగంలో చూసినా మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారన్నారు. నల్లగొండ నియోజకవర్గం నుండి సుమారు 70 టీమ్‌ల కళాబృందాలు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని, ఉత్తమ ప్రతిభ కనబర్చిన టీమ్‌కు పారితోషికం అందజేస్తామన్నారు. నాలుగు రోజుల పాటు కోలాటం, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఈ నెల 8న విజేతలకు మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎంపిపి సుమన్, వైస్ ఎంపిపి పరమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సరస్వతి, ఎంపిటిసి రత్నమాల, భాగ్య, హారతిరెడ్డి, అప్సర్, అరుణారెడ్డి, సునీత, జయమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలనా దినోత్సవ వేడుకలు

*నాంపల్లి, మార్చి 4 (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు చక్కగా పాఠ్యాంశాలను భోదించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సంజీవరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు స్వపరిపాలనా దినోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా ప్రణాళికాబద్ధంగా చదివి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

*వలిగొండ (ప్రభాతవార్త):*



పీఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య గౌడ్ అన్నారు. శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు పి.వి శ్యాంసుందర్‌రావు సౌజన్యంతో అయుస్మాన్ భారత్ హైల్త్ కార్డుల నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి, మాట్లాడుతూ.. పీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉచిత నమోదు కార్యక్రమం నిర్వహిస్తుందున ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పీవీ శ్యాంసుందర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగెల్లి సుధాకర్, జిల్లా నాయకులు సీహెచ్.రెడ్డి, రాచకొండ కృష్ణ, శీలోజు శ్రీరాములు, మారోజు అనిల్‌కుమార్, ఐదారపు రాములు, బబ్బు శ్రీనివాస్, అంతటి పాండు, బోడిగె ఆనంద్, రావుల పద్మారెడ్డి, పోలు నాగయ్య, బాషవాడ బిక్షపతి, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలి

*అడ్డగూడూరు (ప్రభాతవార్త):*



అడ్డగూడూరు మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన మాల కులస్తుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ.. ప్రధాన డిమాండ్‌తో ఈనెల 25న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని, కరపత్రాలు విడుదల చేసారు. రాష్ట్ర నాయకులు వెంకట రత్నం పాల్గొని మాలలు ఆర్థికంగా రాజకీయంగా ఎదిగి ఉన్నత స్థానాల్లో నిలవాలని వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మెట్టు హరి, రాష్ట్ర నాయకులు బోడ బాబురావు, మహిళా సంఘం అధ్యక్షురాలు బోడ సుజాత, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల నరసయ్య, సూర్యాపేట జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఎడ్ల కళ్యాణ్, మండల లతీఫ్, యాదగిరి, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో దేశం అప్పు, గ్యాస్ ధరలు మూడు రెట్లు పెరిగాయి

తుర్కపల్లి (ప్రభాతవార్త): మోడీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి గ్యాస్ ధరలు మూడు రెట్లు పెరిగాయని పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. కేంద్రం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ ఇచ్చిన నిరసన కార్యక్రమాల పిలుపులో భాగంగా తుర్కపల్లి మండలం మాదాపూర్‌లో కట్టెల పొయ్యితో రోడ్‌పై వంట చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. 2104 వంట గ్యాస్ ధర 400 ఉండగా నేడు రూ.1150 అయ్యిందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నిత్యావసర ధరలు పెంచుతుందని నిరసనలు తెలియజేస్తే దేశం కోసం ధర్మం కోసం ప్రజలు భరించాలని బిజెపి చెప్పుందని



విమర్శించారు. బిజెపి అధికారంలోకి రాక ముందు 64 సంవత్సరాల కాలంలో దేశం అప్పు 62 లక్షల కోట్లు ఐతే ఒక్క బిజెపి పాలనలో 2021-22 నాటికి 73 లక్షల కోట్లు అదనంగా అప్పు చేసిందని, గత సంవత్సరం నాటికే ఈ దేశం అప్పు 135 లక్షల కోట్లకు చేరుకున్నదని, ఇందులో 4 లక్షలకోట్లకుపైగా నిత్యం దేశ భక్తి గురించి మాట్లాడే స్వదేశీ దేశ భక్తులు పార్టీ విదేశీయుల వదదన అప్పు చేశారని విమర్శించారు. ఒకే దేశం ఒకే పన్ను అని నిత్యం బజన చేసే దేశ భక్తులు ధరలు నియంత్రించడం కోసం పెట్రోల్, డీజిల్‌పై ఎందుకు జిఎస్‌టి విధించడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా పెంచిన ధరలను తగ్గించాలని, పెట్రోల్, డీజిల్‌పై జిఎస్‌టి విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య, ఎండి జహంగీర్, సిఐటియు మండల కన్వీనర్, తూటి వెంకటేశం, గడ్డమీది నర్సింహా, మాదాపూర్ శాఖ కార్యదర్శి నాగులు, దేవరకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

మోత్కూరు, (ప్రభాతవార్త : మోత్కూరు మున్సిపాలిటీ అంగడిబజార్‌లో క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శనివారం రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.జీ.లక్ష్మీనర్సింహారెడ్డి, డా.వడ్డేపల్లి రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. యువత ఖాళీ సమయాన్ని కంప్యూటర్లు, సెల్‌ఫోన్‌లతో కాలం గడుపుతూ మానసిక పరిపక్వాన్ని కోల్పోతున్నారని అలా కాకుండా ఖాళీ సమయాన్ని క్రీడా మైదానంలో గడపాలని సూచించారు. సామాజిక అవగాహన జీవితంలో గెలుపు ఓటములను ఎదుర్కొనే విధంగా మానసికంగా, శారీరకంగా దృఢంగా కావాలని వారు సూచిస్తూ ప్రభుత్వాలు కూడా గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే విధంగా కార్యచరణ రూపొందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవినిమల్లు, అన్నాల శ్రీనివాసరెడ్డి, దేవరపల్లి రంగారెడ్డి, అవిశెట్టి రాజు, కొప్పుల రవీందర్‌రెడ్డి, నిమ్మల శ్రీను, బద్దం



మహేందర్‌రెడ్డి, నిర్వాహకులు అవిశెట్టి కిరణ్‌కుమార్, అవిశెట్టి ఉతేజ్, అవిశెట్టి ఉదయ్, రెడ్ల సంతోష్, బంధారపు శ్రీహరి, బీసు రావులు, మల్లెబోయిన వెంకటేష్, కల్లూరి ఉదయ్, రొట్ల వెంకన్న, హన్మకొండ సంతోష్, బరిజ వెంకీ, సంపత్, మధు, బీసు శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్‌కు కృతజ్ఞతల వర్షం

మోత్కూరు, (ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు జంగాల కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేపించిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌ను తిరుమలగిరిలోని ఆయన నివాసంలో 12వ వార్డు కౌన్సిలర్ కుమారస్వామి, బాలెంల మధు, ఊర సారయ్యలు మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా గాంధీనగర్‌లోని ప్రజలకు మంచినీరు అందించేందుకు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ సూచనలతో 12 వార్డు కౌన్సిలర్ కూరెళ్ళ కుమారస్వామి ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చారు. ఈ 2లక్షల వ్యయంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి త్వరలోనే ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ చేతులమీదుగా ప్రారంభించి కాలనీవాసులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ సహకారంతో గాంధీనగర్ కాలనీ అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ఆయన వెంట నాయకులు మోత్కూరు మున్సిపాలిటీ యూత్ ఉపాధ్యాయులు కూరెళ్ళ ఇంద్రశేఖర్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రమేష్, 12వ వార్డు అధ్యక్షులు కూరెళ్ళ సైదులు, కార్మిక విభాగం మున్సిపల్ ఉపాధ్యక్షులు కూరెళ్ళ నాగరాజు, 12 వార్డ్ యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి నగేష్, బందెల శ్రీను, కూరెళ్ళ యాదగిరి, చెడిపల్లి ఆనంద్, సూరారం నర్సింహా ఉన్నారు.

# రామలింగేశ్వర స్వామి గుడి ప్రాంగణంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

మోత్కూరు, (ప్రభాతవార్త : తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ప్రత్యేక నిధుల నుండి మంజూరైన రూ.5లక్షల వ్యయం నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ నెల 6వ తేదీ నుండి శ్రీ రామలింగేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నందున పనులను ముమ్మరంగా చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు పనులను ప్రత్యేక దృష్టితో ఆలయ అభివృద్ధి కోసం, భక్తుల సౌకర్యార్థం కోసం పనులను ప్రారంభించినట్లు మున్సిపల్ చైర్మన్ సావిత్రి మేఘారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుండెగోని రామచంద్రగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ సీ.శ్రీకాంత్, కో.ఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహా, కట్టూరి అంజయ్య, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, ఆలయ కమిటీ సభ్యులు బుర్ర నర్సింహా, కోల శ్రీను, మోరిగాల శ్రీను, నూదగాని కృష్ణయ్య, బయ్యని రాజు, బొల్లెపల్లి సీతయ్య, గొరిగాల వెంకన్న, మర్రి ఆనందం తదితరులు పాల్గొన్నారు.



# రావులపల్లి గ్రామ 200 మంది నిరుపేదల మందికి ఇంటిస్థలాలు ఇవ్వాలి

## -సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త:



పోచంపల్లి మండలం పెద్ద రావులపల్లి గ్రామంలో గత పది సంవత్సరాలుగా ఈ గ్రామ నిరుపేదలు ఇంటిని నివేషస్థలాల కోసం ఆందోళన నిర్వహిస్తున్నారు. ఆ గ్రామ సమీపంలో గల ప్రభుత్వ భూమి మిగులు భూమి సర్వే నెంబర్ 276 సర్వే నెంబర్ గలదు విస్తీర్ణం 4-38 గుంటల భూమి ఉన్నట్లుగా రెవెన్యూ అధికారులు సర్వే వేయించి ధ్రువీకరించుకున్నారు. ఆక్రమణకు గురైన భూమిని వెలికితీయాలని గ్రామంలో ఉండబడిన 200 మంది నిరుపేదలకు ఇట్టి భూమిని ఇంటి స్థలాలకు కేటాయించాలని సంబంధిత జిల్లా కలెక్టర్‌కి, రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. శనివారం స్థానిక తహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పిస్తూ పైన పేర్కొనబడిన సర్వే రిపోర్టును అనుసరించి 4 ఎకరాలు 38 గుంటల భూమిని స్వాధీన పరచుకుని, పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, సిపిఐ మండల కార్యదర్శి గోదల భూషణ్, బీబీనగర్ మండల కార్యదర్శి కాశపాక దయాకర్, రైతు సంఘం నాయకులు సంఘం గణేష్, మహేష్, పున్నముని కృష్ణ, మిరియాల కృష్ణమూర్తి, పబ్ యాదయ్య, కంటే శ్రీశైలం, ఏఐవైఎఫ్ నాయకులు కోరే సాయి, దొంతి లక్ష్మీ, భీమల అదందాలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు

తుర్కపల్లి (ప్రభాతవార్త:



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల కోసం తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరాస్తాలో భువనగిరి ప్రజ్ఞాపూర్ జాతీయ రహదారిపై నిన్న అర్హులైన లబ్ధిదారులతో కలిసి రాస్తారోకో నిర్వహించిన పడాల శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, తుర్కపల్లి 2వ వార్డు సభ్యుడు ఆకుల సతీష్‌ల పైన దౌర్జన్యంగా అక్రమ కేసులు నమోదు చేయడం ప్రజా స్వామ్యంలో మంచి పద్ధతి కాదని తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసుల చేత అక్రమంగా కేసులు పెట్టించడం దుర్మార్గమని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతటి పోరాటాలకైనా ఎన్ని కేసులు పెట్టుకున్న భయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

# సామాన్య ప్రజలకు గుది బండగా మారిన గ్యాస్ సిలిండర్ ధరలు

మోత్కూరు, (ప్రభాతవార్త : పేదల కడుపు కొట్టి కార్పొరేట్ పెద్దలకు మోడీ సర్కారు దోచి పెడుతుందని పెరిగిన సిలిండర్ ధరలు వెంటనే తగ్గించాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ పిలుపు మేరకు మోత్కూరు మండలం పొలడుగు గ్రామశాఖ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని కోరుతూ నిరసనగా మోదీ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు దడిపెట్టి ప్రభాకర్, గొంపెల్లి ముత్తమ్మ, చింతకింద సోమరాజు, వడ్డెపల్లి లక్ష్మణ్, కొంపెల్లి గంగయ్య, వేడి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## బీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, మార్చి 4 ప్రభాతవార్త



టీఆరెస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు భరోసానిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఇటీవల ప్రమాదాలబారిన పడి మరణించిన కట్టంగూర్ మండలం మల్లారం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ దాసరి యల్లయ్యకు బిఆర్ఎస్ పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలకు బాసటగా నిలవాలనే లక్ష్యంతో సీఎం కెసిఆర్ గారు ప్రమాద బీమా సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మల్లారం సర్పంచి దాసరి సంజయ్‌కుమార్, ఉపసర ్పంచి గాదగోని సుజాతమురళీగౌడ్, నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, జానయ్య, నాగయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## ముగిసిన స్వచ్ఛభారత్ శిక్షణ

కట్టంగూర్, మార్చి 4 ప్రభాతవార్త



గత మూడు రోజులుగా మండలంలో జరుగుతున్న స్వచ్ఛ భారత్ శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈమేరకు శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పారిశుద్ధ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. పరి శుభ్రతతోనే అనారోగ్యాల బారిన పడకుండా ఉంటారన్నారు. ఈకార్య క్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఎండి మొహీనుద్దీన్, ఇన్చార్జి ఎంపీడీవో చింతమల్ల చలపతి, ప్రభాకర్‌రెడ్డి, కట్టంగూర్ సర్పంచి చెనగోని సతీష్‌గౌడ్, ఎంపిఓ మహ్మద్ ఆథర్‌ఫర్వేజ్, ఎపిఓ కడియం రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ సిఈఓ ఆకస్మిక తనిఖీ

డిండి,మార్చి 4 ప్రభాతవార్త



డిండి మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని శనివారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి(సిఈఓ) ఎన్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జడ్పీ సిఈఓ మాట్లాడుతూ పనులను ఆయా శాఖల సిబ ్బంది సకాలంలో పూర్తి చేయాలని, పనుల్లో అలసత్వం వహిస్తే ఊరుకునేదిలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గిరిబాబు, ఎంపిఓ శ్రావణ్‌కుమార్, ఎపిఓ జయరాజు, ఎపిఎం సిహెచ్ నాగలీల, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ

డిండి,మార్చి 4 ప్రభాతవార్త



చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలు బోధించి అందరికి ఆదర్శంగా నిలిచారు. మండలంలోని ప్రతాప్‌నగర్ ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ గా పల్లవి,జిల్లా విద్యాధికారిగా చరణ్,మండల విద్యాధికారిగా దుర్గాభవాని, ప్రధానో పాధ్యాయులుగా శివ,మండల వైద్యాధికారిగా సాన్వి,పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి లక్ష్మి తిరుపతి,ప్రధానోపాధ్యాయులు నారోజు పవన్,ఉపాధ్యాయులు వీరబాబు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల ముదిరాజ్ సంఘం కార్యవర్గం

డిండి,మార్చి 4 ప్రభాతవార్త

డిండి మండల కేంద్రంలో గంగాభవాని దేవాలయం వద్ద ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పోలం శ్రీనివాసులుముదిరాజ్, ఉపాధ్యక్షులుగా తవిటి సుధాకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా బలుముల ప్రేమ్‌కుమార్ ముదిరాజ్, కోశాధికారిగా పోలం మల్లేష్ ముదిరాజ్, సహాయ కార్యదర్శిగా నూకం శ్రీనివాసులు ముదిరాజ్, ఆడిటర్స్ పోలం సురేష్ ముదిరాజ్, బల్యారి సాయిబాబా ముదిరాజ్, సలహాదారులుగా పోలం లక్ష్మణ్, గిరమోని శ్రీనయ్య, మేకల కాశన్న, తవిటి సైదులు, గుడి రాములు, పోలం కృష్ణయ్య, బలుముల తిరుపతయ్య ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ వారు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శి విధులకు ఆటంకం

### నలుగురిపై కేసు నమోదు

డిండి,మార్చి 4 ప్రభాతవార్త

పంచాయతీ కార్యదర్శి విధులకు ఆటంకం కల్పించిన నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు డిండి సబ్ ఇన్‌స్పెక్టర్ దేరంగుల సైదులు వెల్లడించారు. ఈమేరకు ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం మండలంలోని పడమటితండా గ్రామపంచాయతీ కార్యాలయానికి ముడావత్ శంకర్, ముడావత్ నరేష్, రమావత్ పాండు, ముడావత్ రవి తదితరులు తాళం వేశారు. దీంతో పంచాయతీ కార్యదర్శి నవ్య తమ విధులకు ఆటంకం కల్పిస్తున్నారని పేర్కొంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే ఫిర్యాదును అందుకున్న డిండి ఎస్ఐ దేరంగుల సైదులు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి మార్చి 4 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. అనంతరం స్వామివారి గరుడ వాహన సేవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు,కార్యనిర్వహణ అధికారి సిరి కొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి,ఆం జనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అనాథ శవానికి అంత్యక్రియలు

డిండి,మార్చి 4 ప్రభాతవార్త



అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించి తమ గొప్పమనస్సును చాటుకున్నారు డిండి మత్స్యసహకార సొసైటీ చైర్మన్ మేకల కాశన్న. వివరాల్లోకి వెళితే డిండి మండలకేంద్రంలో మృతిచెందిన అనాథ శవం దగ్గరకు ఎవరూ రాకపోవడంతో మేకల సాయన్నతోపాటు వార్డుసభ్యులు నిరంజన్, మల్లప్ప, ఎద్ల శ్రీను, నబీ తదితరులు ముందుకు వచ్చి శవాన్ని గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వీరి మానవత్వాన్ని అభినందించారు.

## ఘనంగా నృసింహునికి లక్ష తులసి పూజ

మఠంపల్లి మార్చి 4 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి నృసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర దేవాదాయశాఖ సహాయ కమీషనర్ శ్రీవెంకటప్రసాదరావు శోభారాణి దంపతులచే లక్ష తులసి పూజ కార్యక్ర మాన్ని శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు, వేదపాఠశాల విద్యార్థులచే అత్యంతవైభవోపేతంగా వేద మంత్ర పఠనంచే పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన

అడవిదేవులపల్లి మార్చి 4 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, కెజిబివి పాఠశాలలో శనివారం 10వ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలనను టీం లీడర్ జి.సాంబశివరావు సారథ్యంలో బృంద సభ్యులు ఎం.బీమా, ఎల్.నాగరాజు సందర్శించి సబ్జెక్ట్‌ల వారీగా రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.డి.అబ్బాస్అలీ, కెజిబివి ఎస్‌వో పద్మావతి, ఉపాధా ్యయునీ ఉపాధ్యాయులు అంకిరెడ్డి, శ్రీనివాసరావు, కవిత, నీలి మ, సురేష్‌కుమార్, మునీశ్వరి, శోభ, పార్వతి, ఎండి.వాజిద్‌అలీ, చంద్రకళ, శేఖర్‌రెడ్డి, శీనయ్య, కెజిబివి ఉపాధ్యాయినిలు విజయలక్ష్మి, టీనా, మార్గరెట్, గీత, స్వప్న, అనూష, జ్యోతి, వసంతకుమార్‌లు పాల్గొన్నారు.

# బక్కమంతులగూడెం గ్రామపంచాయితీ అక్రమాలపై విచారణ చేపట్టాలి



మఠంపల్లి మార్చి 4 ప్రభాతవార్త

మండలంలోని బక్కమంతులగూడెం గ్రామ పంచాయితీలో అక్రమాలు చోటు చేసుకున్నాయని వాటిపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని గ్రామ ఉపసర్పంచ్ వల్లపుదాసు నాగలక్ష్మి అన్నారు. శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బక్క మంతుల గూడెం గ్రామపంచాయితీలో నిధులు దుర్వినియోగ మయ్యాయని, వీధి దీపాలు వేయించకుండానే వేయించినట్లుగా రూ.2 లక్షల 50వేలు బిల్లు పెట్టి తీర్మానం చేయించి నిధులు కాజేసారని, గ్రామానికి చెందిన వీధి దీపాలు వేయిస్తే వాటికి బిల్లు పెట్టుకున్నారని, అదే విధంగా అసలు వీధిదీపాలు వేయకుండానే రూ.3 లక్షల 50వేలు కాజేయాలని ఆ చెక్కుపై సంతకం చేయాలని నాపై ఒత్తిడి చేశారని చేయని పనులకు ఎలా సంతకం చేస్తానని ప్రశ్నించడంతో నాపై కక్ష పెట్టుకొని వార్డు సభ్యు లతో తీర్మానం చేయించి నా చెక్‌పవర్‌ను రద్దు చేయించారని అన్నారు. బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయకుండానే దొంగ బిల్లులు సృష్టించి బిల్లులు దాచేశారని, గ్రామంలో పైపులైన్ల లీకేజీ, మోటార్ రిపేర్ల పేరుతో డబ్బులు డ్రా చేశారని ఆమె ఆరోపించారు. రాజకీయ నాయకులు ఒత్తిళ్లతోనే ఎటువంటి విచారణ చేయకుండా ఎంపివో ఆంజనేయులు తప్పుడు నివేదిక ఇచ్చి చెక్ పవర్ రద్దు కావడానికి కారణమయ్యారని గ్రామపంచాయితీలో జరిగిన అవినీతిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు.

**నాగలక్ష్మి చెక్ పవర్ రద్దు ...**

మండలంలోని బక్కమంతులగూడెం ఉపసర్పంచ్ వల్లపుదాసు నాగలక్ష్మి గ్రామపంచాయితీలో జరిగే అభివృద్ధి పనులకు చెక్కులపై సంతకాలు చేయకుండా నిరాకరించడంతో జిల్లా పంచాయితీ అధికారుల ఆదేశాల మేరకు ఆమె చెక్ పవర్‌ను రద్దు చేసి 8వ వార్డు మెంబర్ టి.బ్రహ్మంకు సహ సంతకందారుగా అవకాశం కల్పించడం జరిగిందని ఎంపివో ఆంజనేయులు శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు.

# ముక్త్యాల బ్రాంచ్‌కెనాల్ లిఫ్ట్ నిర్మాణ పనులు నిలిపివేయాలి

- పాత లిఫ్ట్‌లను మరమ్మతులు చేసి కొనసాగించాలి
- లిఫ్ట్‌ల వలన భూములు కోల్పోతున్నాం
- తహసిల్దార్ కార్యాలయం ముందు రైతుల నిరసన



చింతలపాలెం మార్చి 4 ప్రభాతవార్త

కొత్త వెల్లటూరు నుండి ముక్త్యాల కెనాల్ వరకు సుమారు రూ.1450 కోట్లతో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌ను ప్రభుత్వం నిర్మించ తలపెట్టి కొనసాగిస్తున్న లిఫ్ట్ పనులను తక్షణమే నిలిపివేయాలంటూ అఖిలపక్ష నాయకులు, రైతులు డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి రైతులు ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు, అఖిలపక్షాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు నిర్మించే లిఫ్ట్‌ల వలన భూములు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పులిచింతల ప్రాజెక్ట్ ముంపు కింద భూములను కోల్పోయి సరైన నష్ట పరిహారం అందక చాలా ఇబ్బందులు పడ్డామన్నారు. ఇపుడు ముక్త్యాల బ్రాంచ్‌కెనాల్ అంటూ రైతులకు సమాచారం ఇవ్వకుండా మళ్లీ భూములను తవ్వుతున్నారు. లిఫ్ట్‌ను నిర్మించడం మాకు ఇష్టం లేదంటూ..ప్రస్తుతం ఉన్న లిఫ్ట్‌లను మరమ్మతులు చేసి రైతులకు నీరందించి మాకు న్యాయం చేయాలి అంటూ తహసిల్దార్ వాజిద్ అలీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకటరెడ్డి, వీరారెడ్డి, సంజీవరెడ్డి, సీతారాములు, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి శ్రీనివాసరెడ్డి, లక్ష్మారెడ్డి, మౌలాలి, వెల్లటూరు రైతులు జగన్‌మోహన్‌రెడ్డి, వెంకటరెడ్డి, నాయకులు వట్టెపు సైదులు పాల్గొన్నారు.

వాయిస్‌లు...

**యర్రం లక్ష్మారెడ్డి, (శివగంగ లిఫ్ట్ చైర్మన్)...**

ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ పనులను వెంటనే నిలిపివేసి ప్రస్తుతం ఉన్న లిఫ్ట్‌లను మరమ్మతులు చేసి రైతుల పంటలకు నీరందించాలి. ప్రస్తుతం శివగంగ లిఫ్ట్ మరమ్మతులకు సుమారు రూ.కోటి వరకు ఖర్చుఅవుతుందని, నిధుల కొరకు ప్రపోజల్స్ అధికారులకు పంపామన్నారు.

**కీసర జగన్‌మోహన్‌రెడ్డి, (రైతు, వెల్లటూరు)...**

మేము గతంలో పులిచింతల ప్రాజెక్ట్ కింద భూములను ఇచ్చి ఎన్నో ఇబ్బందులకు గురయ్యాం. ప్రాజెక్ట్ కింద ముంపుకు గురికాగా సుమారు 90 ఎకరాల భూమి మిగిలి ఉండటంతో సేద్యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాము. ఇపుడు నూతన లిఫ్ట్ నిర్మాణ పనులకు మేము ఆమోదం తెలిపితే మేం రోడ్డున పడక తప్పదు. ఎట్టి పరిస్థితుల్లో మా భూములను వదులుకోబోమని స్పష్టం చేస్తున్నాం.

# చౌటుప్పల్‌లో అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్టు

- డిసిఎంలో తరలిస్తున్న 400 కిలోల గంజాయి పట్టివేత
- ఎస్కార్ట్‌గా ఉన్న ఒక కారు, డిసిఎం, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం
- నలుగురి అరెస్టు.. పరారిలో మరో ముగ్గురు..
- పరారిలో ఉన్న వారి కోసం రెండు ప్రత్యేక బృందాల ఏర్పాటు





చౌటుప్పల్, మార్చి 4 ప్రభాతవార్త

అంతర్ రాష్ట్ర మాదక ద్రవ్యాలను అక్రమంగా తరలిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను చౌటుప్పల్ పోలీసులు వలపన్ని పట్టుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. రాచకొండ కమిషనరేట్ సిపి దేవంద్ర సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో అరెస్టులు జరుగగా, అడిషనల్ సిపి వి.సత్యనారాయణ, రాచకొండ డిసిపి ఎం.రాజేష్‌చంద్రల పర్యవేక్షణలో చౌటుప్పల్ ఎసిపి ఎన్.ఉదయ్‌రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ వై.మల్లికార్జున్‌రెడ్డి, రామన్నపేట సిఐ మోతీరాంల ఆధ్వర్యంలో చౌటుప్పల్ డివిజనల్ పోలీసులు వలిగొండ రోడ్డులో శనివారం ఉదయం టీ షాపు వద్ద డెకాయ్ ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు వాహనాన్ని పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎపిలోని అన్నవరం నుంచి గంజాయి రవాణా చేస్తూ రాజమండ్రి, ఖమ్మం, తొర్రూరు, తిరుమలగిరి, అడ్డగూడూరు, మోత్కూర్, వలిగొండ, చౌటుప్పల్ మీదుగా హైద్రాబాద్‌కు డిసిఎం నెం. ఎపి31 ఎక్స్ 5448ను రీ మోడిఫికేషన్ చేసి ట్రక్కు కింది భాగంలో ప్రత్యేకంగా తయారు చేసిన బాక్స్‌లో సుమారు రూ.1.50 కోట్ల విలువచేసే 400 కిలోల నిషేదిత గంజాయిని పేర్చి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. డిసిఎంతో పాటు రవాణాకు పాల్పడుతున్న హన్మకొండకు చెందిన బానోతు వీరన్న, శ్రీశైలంకు చెందిన కర్రె శ్రీశైలం, హైద్రాబాద్‌కు చెందిన కేతావత్ శంకర్ నాయక్, వరంగల్‌కు చెందిన పంజా సూరయ్యలను అరెస్టు చేశారు. వారు ఉపయోగించిన ఎస్కాట్ కారును, ఐదు సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పరారిలో ఉన్న వారిని పట్టుకునేందుకు రెండు పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు.

# అంగన్‌వాడీ కేంద్రాలలో ఘనంగా అక్షరాభ్యాస వేడుకలు

అడవిదేవులపల్లి మార్చి 4 ప్రభాతవార్త



మండలకేంద్రం 4వ అంగన్‌వాడీకేంద్రంలో, మండలపరిధిలోని బాలాజీతండా అంగన్‌వాడీకేంద్రంలో శనివారం చిన్న పిల్లలకు సామూహిక అన్నప్రాసన, అక్షరాభ్యాస వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రమాదేవి పాల్గొని మాట్లాడుతూ అంగన్‌వాడీకేంద్రాలలో పిల్లలకు ప్రతి నెల బరువులు చూసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్నామన్నారు. ఎవరైనా లోప పోషణకు గురైనట్లయితే వారిపట్ల ఎక్కువ శ్రద్ధ వహించి ఆ పిల్లలకు స్పెషల్ ఫీడింగ్, అదనపు ఆహారాన్ని ఇస్తున్నామని తెలిపారు. కావున ప్రజలందరు సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోరబాలికలు, గ్రామస్థులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళల పట్ల వివక్షత ఉండకూడదు : సిడిపిఓ శైలజ

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 4 ప్రభాతవార్త




సమాజంలో లింగ వివక్షత కొనసాగకుండా మరింత చైతన్యం రావాల్సిన అవసరం ఉందని రామన్నపేట సిడిపిఓ చాగంటి శైలజ అన్నారు. శనివారం నారాయణపురంలోని మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ప్రజా ప్రతినిధులను, అధికారులను ఘనంగా సన్మానించారు. ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సిడిపిఓ శైలజ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు దాటినా సమాజంలో మహిళలు, ఆడ కురురుల పట్ల అక్కడక్కడ లింగ వివక్షత కొనసాగుతుందన్నారు. అబ్బాయిలే పుట్టాలి, అమ్మాయిలు పుట్టకూడదు అనే మానసిక రుగ్మత ఉండటం సరైంది కాదన్నారు. చదువు, పెళ్లిల్ల విషయంలోనూ ఇలాంటి తేడాలను ప్రదర్శించకూడదన్నారు. పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఎంపిపి గుత్తా ఉమాదేవి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతిలు అన్నారు. ఈ కార్యరకమంలో తహశీల్దార్ శ్రీనివాసరాజు, ఎంపిడిఓ రాములు, ఎసి డిపిఓ సమీరా మీర్జా, డిటి పల్లవిరెడ్డి, ఆర్ఐ కవిత, మహిళా సర్పంచులు, ఎంపిటిసిలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు, అరుణ, జయమ్మ, సునిత, మంజుల, అరుణ, అలివేలు, మంగ తదితరులున్నారు.

# రాష్ట్ర స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టుకు ఎంపికైన నారాయణపురం విద్యార్థులు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 4 ప్రభాతవార్త

ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యూకేషనల్ రిసెర్చ్, ట్రైనింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్టుల్లో నారాయణపురం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఎం.హర్షవర్ధన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా భువనగిరిలోని వైఎస్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హర్షవర్ధన్‌కు మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ నారాయణరెడ్డి తదితరులున్నారు.



# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా, (ప్రభాతవార్త). మార్చి 4:

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలం వీర్లగడ్డతండా గ్రామ పంచాయతీ పరిధిలోని పుల్లారెడ్డిగూడెం గ్రామంలో సీడీపీ నిధుల నుంచి మంజూరైన నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సబండ వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, గ్రామాల అభివృద్దే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, ఎంపీపీలు భగవాన్‌నాయక్, సుమతిపురుషోత్తం, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రావుల రాంబాబు, ఉర్లగొండ వెంకటయ్య, మాజీఎంపీపీ అల్లి పెద్దిరాజు, జిల్లా మున్సిపాల్ కౌన్సిల్ల ఫోరం అధ్యక్షులు వర్ర వెంకటరెడ్డి, సర్పంచ్‌లు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సంధ్యారాముునాయక్, మనాది శేఖర్, నాయకులు



మున్నా, మనాది పురుషోత్తంయాదవ్, పసుల ప్రసాద్, అస్గర్, మక్బూల్, జలీల్‌ఖాన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500కే సిలిండర్

## జనగాం ఉపేందర్‌రెడ్డి

ఆలేరు, మార్చి 4, (ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే రూ.500కే గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తుందని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగా ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక సబట్ స్టాండ్ ఆవరణలో మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్‌పై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని పెద్ద ఎత్తున గ్యాస్ సిలిండర్లతో నిరసన చేపట్టారు. ముఖ్యఅతిథిగా జనగాం ఉపేందర్‌రెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను పెంచి సామాన్యులపై భారం మోపారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, బస్, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచి ప్రజలను దోచుకుంటుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, పట్టణ అధ్యక్షులు పాము అనిత, మోటకొండూర్ మహిళ అధ్యక్షులు యూస్సీ రాణి, ఎస్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి నీలం వెంకటస్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యాసాగర్, యూత్ నాయకులు పల్లె సంతోష్, కలకుంట్ల లోకేష్, గాజుల దశరథ, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళిత చైతన్య గ్రామీణ సభ కరపత్రాలు అవిష్కరణ

హాలియా, (ప్రభాతవార్త). మార్చి 4:

అనుముల ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా ఇందు, ఎమ్ఈవోగా మల్లీశ్వరి, డీఈవోగా అఫ్రిన్, కలెక్టర్‌గా నేత్ర, కేంద్ర మంత్రిగా మధుశ్రీ, గవర్నర్‌గా శ్రావ్య, ఎంపీపీగా రాజ్యలక్ష్మి, ఎమ్మెల్యేగా జాన్ జోసెఫ్, ఎమ్మెల్సీగా భానుప్రకాష్, అల్లి రోహిత్, విద్యాశాఖ మంత్రిగా గిరిజాలక్ష్మి, ఆర్‌డీవో ధనూష్‌లు వ్యవహరించారు. అనంతరం హాలియాలోని అంబేద్కర్, జగ్జీవన్‌రాంల విగ్రహాలకు పూలమాలలు వేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చంద్రుడునాయక్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో లోక్యనాథ్, నిమ్మల నిర్మలాదేవి, మన్నెం వెంకటేశ్వర్లు, మంచికంటి మధుసూదన్,



కంచర్ల రజిత, మన్నెం సౌజన్య, విద్యార్థులు, తల్లి తండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

ఆలేరు, మార్చి 4, (ప్రభాతవార్త):



ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులముల అభివృద్ది శాఖ బాలికల వసతి గృహం ఆలేరు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలన చేస్తూ వసతి గృహంలోని ప్రతి ఒక్క విద్యార్థిని పిలిచి అటెండెన్స్ తీసుకొని వసతి గృహంలో భోజన వసతిని, ఇతర వసతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రభుత్వ విప్ సందర్శించిన సమయంలో వార్డెన్ సోనీ యాదగిరిగుట్ట వసతి గృహంలో ఇంచార్జిగా ఉన్నందున అక్కడికి వెళ్లారని విద్యార్థులు తెలిపారు. సమయానికి నాలుగు గంటలకు పెట్టవలసిన పలహారం పెట్టనందున మండిపడ్డారు. పిల్లలకు సమయానికి భోజనం పెట్టాలని తెలియజేశారు. 40 మంది విద్యార్థులకు గాను వసతి గృహంలో 22 మంది మాత్రమే కలరు వంటశాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని మెనూ ప్రకారం ఇన్‌టైంలో బ్రేక్ ఫాస్ట్ కాని లంచ్ కానీ డిన్నర్ పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి వలసలు: ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా, (ప్రభాతవార్త). మార్చి 4:

బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలం వీర్లగడ్డతండా గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తున్న సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుతున్నార్నారు. పార్టీలో చేరిన వారిలో నేనావత్ అశోక్‌కుమార్‌నాయక్, దేపావత్ రామకృష్ణానాయక్, జటావత్ రమేష్, రమావత్ భీమా, రమావత్ మురళి, అంగోతు మురళి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డిగాడ సానుభూతిని తెలిపారు. అయన వెంట నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, ఎంపీపీలు భగవాన్‌నాయక్, సుమతిపురుషోత్తం, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రావుల రాంబాబు, ఉర్లగొండ వెంకటయ్య, మాజీఎంపీపీ అల్లి పెద్దిరాజు,



జిల్లా మున్సిపాల్ కౌన్సిల్ల ఫోరం అధ్యక్షులు వర్ర వెంకటరెడ్డి, సర్పంచ్‌లు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాగలక్ష్మిశ్రీనివాస్‌గౌడ్, సంధ్యారాముునాయక్, మనాది శేఖర్, నాయకులు మున్నా, మనాది పురుషోత్తంయాదవ్, పసుల ప్రసాద్, అస్గర్, మక్బూల్, జలీల్‌ఖాన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకు అవకాశం ఇవ్వండి

ఆలేరు, మార్చి 4, (ప్రభాతవార్త):

ఉమ్మడి మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఉపాధ్యాయ అధ్యాపక ఉమ్మడి సంఘాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రశ్నించే గొంతుకైనటువంటి, విద్యావంతుడు అయినటువంటి ఏవీఎన్‌రెడ్డి అవకాశం ఇవ్వాల్సిందిగా, వారిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించవలసిందిగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టీపీయూఎస్ అదనపు ప్రధాన కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎమ్మెల్సీ ప్రచారానికి సంబంధించి ఉపాధ్యాయులను ఉద్దేశించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అధ్యాపకుడిగా, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్‌గా 15 సంవత్సరాలు బోధనలో విశేషంగా కృషి చేసి, ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తరువాత విద్యారంగం మీద తనకున్న అభిమానం చేత హైదరాబాద్‌లో విద్యాసంస్థలు ప్రారంభించి విద్యారంగంలో ఎన్నో సేవలు చేసి ఆ సేవలను గుర్తుగా విద్యాభూషణ్ అవార్డుతో సన్మానం అందుకున్న శ్రీ ఏవీఎన్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని అలాగే ఏవీఎన్‌రెడ్డి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అధికార అభ్యర్థిగా నిలబెట్టిందని, టీపీయూఎస్ అనుక్షణం విద్యారంగా అవసరాల కోసం సహారాత్మక దృక్పథంతో శ్రమిస్తున్న



ఉపాధ్యాయ సంఘం అని, అలాంటి ఉపాధ్యాయ సంఘం బలపరిచిన అభ్యర్థి కూడా విద్యారంగానికి కృసి చేసే వ్యక్తి కాబట్టి అలాంటి వ్యక్తికి శాసనమండలికి పంపేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీయూఎస్ అదనపు కార్యదర్శి చిలుక శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు ఆర్ ఉమా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాస్కర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి దూడల వెంకటేష్, ఆలేరు మండల అధ్యక్షులు ఎల్ల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలినే మధు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పీఎస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నేరేడుచర్లటౌన్ మార్చి 4 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా విదు త్ స్తంభాలు మార్చుటకు ఈనెల 5న ఆదివారం ముని స్పాల్టీరోడ్డు, విద్యానగర్ వరకు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిపివేయనున్నట్లు వినియోగదారులు సహకరించాలని ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ శనివారం తెలిపారు.

# ఫలించిన జెడ్పిటిసి రామ్‌రెడ్డి ప్రయత్నం

## సంతోషం వ్యక్తం చేసిన ఆయా గ్రామాల రైతులు

తిప్పర్తి, మార్చి 4, ప్రభాతవార్త:
తిప్పర్తి మండలంలోని డి39 కాల్వలో ఎక్కడ ఉన్న మట్టిదిబ్బలు రాళ్ళు మొద్దులు ఉండి గత సంవత్సరం నుంచి రైతులకు నీళ్ళు రాకుండా అనేక ఇబ్బందులు పడవలసి వచ్చేది అదే కాకుండా ఇటీవల వరి పొట్టకు వచ్చే దశలో కరెంటు సమస్య కూడా కొంత కారణం ఉండడంతో పొలాలు ఎండిపోవడంతో ఆయా గ్రామాల రైతులు ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఉండేది గత కొద్ది రోజులు కరెంటు సమస్యతో పరిశీలించి మట్టిదిబ్బలు పేరకపోవడంతో నీళ్ళు రాకపోవడంతో రైతులు రైతుబంధు అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్ దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే నల్లగొండ జెడ్పి ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డికి ఫోన్ ద్వారా విషయం తెలియజేశారు. వెంటనే స్పందించిన రామ్‌రెడ్డి కాలువ ఇరువైపులా పరిశీలించి ప్రొక్లైన్‌తో కాలువలో ఉన్న మట్టి దిబ్బలు కంపచెట్లు గుండ్లు పేరుకుపోయిన మట్టిని తీయించేందుకు వెంటనే తన సొంత ఖర్చులతో పనులు ప్రారంభించారు. గత రెండు రోజులుగా పూడుకతీయులతో పనులు



చేయడంతో కాలువ నీళ్ళు రావడంతో ఆయా గ్రామాలు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కష్టకాలంలో పొలాలు పొట్ట దశలో ఉండే ఎండిపోతున్న సమయంలో ఆదుకున్న జెడ్పిటిసి పా.శం రామ్‌రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## పోషం శ్రీనివాస్‌గౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ

హాలియా, ప్రభాతవార్త. మార్చి 4:



అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోషం శ్రీనివాస్‌గౌడ్ బావ బెజవాడ వంఎకులు గత మూడు రోజుల క్రితం అనారోగ్యంఒ మృతి చెందడంతో వారి నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, ఎంపీపీలు భగవాన్‌నాయక్, సుమతిపురుషోత్తం, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రావుల రాంబాబు, ఉర్లగొండ వెంకటయ్య, మాజీఎంపీపీ అల్లి పెద్దిరాజు, జిల్లా ముస్సిపాల్ కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాగలక్ష్మిశ్రీనివాస్‌గౌడ్, సంధ్యారామునాయక్, మనాది శేఖర్, నాయకులు మున్నా, మనాది పురుషోత్తంయాదవ్, పసుల ప్రసాద్, అస్గర్, మక్బూల్, జలీల్‌ఖాన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయంలో 16రోజుల పండుగ కార్యక్రమం

కేతేపల్లి, మార్చి 4, ప్రభాతవార్త:



శ్రీశ్రీశ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయం ఇనుపాములలో ఈ రోజు 16 రోజుల పండుగ కార్యక్రమం కనుల పండగగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ఛైర్మన్ కానుగు యాదగిరి గౌడన దంపతులు సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి దంపతులు ధర్మకర్తలు పాశం లలిత ప్రభాకర్‌రెడ్డి, బత్తుల సత్యనారాయణ రెడ్డి దంపతులు, నిరంజన్ యాదవ్, లింగయ్య, బత్తుల సంజీవరెడ్డి దంపతులు, బత్తుల వేణుమాధవరెడ్డి దంపతులు, బత్తుల నరసింహారెడ్డి దంపతులు, బత్తుల శేఖర్‌రెడ్డి, శేషుగోని వెంకన్న గౌడ్, గునుగుంట్ల సైదులు గౌడ్, కానుగు బాలు, పూజారి వేణుశర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. భక్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సిపిఎం జన చైతన్య యాత్ర జయప్రదం చేయండి

తిప్పర్తి, మార్చి 4, ప్రభాతవార్త:



ప్రజాస్వామ్యం లౌకికతత్వం సామాజిక న్యాయం పరిరక్షణే లక్ష్యంగా మార్చి 17 నుంచి 23 వరకు సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే జన చైతన్య యాత్ర జయప్రదం చేయాలని సిపిఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం తిప్పర్తి మండల కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవన్‌లో జరిగిన సిపిఎం తిప్పర్తి మండల కమిటీ సమావేశంలో పాల్గొని సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్, డీజిల్ నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తుందని బడా కార్పొరేట్ వ్యాపారులకు మేలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించి నిత్యావసర సరుకులు నియంత్రించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజలను చైతన్యం చేయడానికి గ్రామ గ్రామానా సభలు నిర్వహించాలని 17 నుంచి 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జన చైతన్యయాత్ర నిర్వహించి ప్రజలను చైతన్యం చేయడానికి ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, మండల కార్యదర్శి మన్నెం భిక్షం, బీరెడ్డి సతీతారమరెడ్డి, లతీఫ్, గండమళ్ళ రాములు, గంటెకంపు రమణయ్య, దొంగరి వెంకన్న, పోకల శశిధర్ ఆకిటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## పంగవానికుంట తండాలో మహిళా దినోత్సవం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 4:
అనుముల మండలం పంగవానికుంట తండా అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈసం దర్భంగా కొత్తగా నమోదైనా పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించి హోళి పండుగ ప్రాముఖ్యత గురించి వివరించి హోళి సంబరాలు నిర్వ హించారు. అనంతరం సూపర్‌వైజర్ రమాదేవి, ఆశా వర్కర్ సోనీ, అంగన్‌వాడీ టీచర్ సునీతలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సునీత, మంగమ్మ, నాగజ్యోతి, గోవిందమ్మ, ఆశా సోనీ, స్కూల్ టీచర్ అలివేలు, తల్లులు, కిశోర బాలికలకు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులంతా భద్రతా సూత్రాలను పాటించాలి

మేళ్ళచెరువు మార్చి 4 ప్రభాతవార్త
స్థానిక మైహోం ఇండస్ట్రీయస్ మహసిమెంట్ ప్రాంగణంలో 52వ జాతీయ భద్రతా వారోత్సవాల ప్రారంభసభలోప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పరి శ్రమ ఉద్యోగులంతా, కార్మికులంతా ప్రతి నిత్యం ప్రతినిమిషం భద్రతా సూత్రాలను తప్పనిసరిగా పాటి ంచాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్మికుడు యాజమాన్యం అందించిన సేఫ్టీ టి



టిఈలను ధరించాలని, పరి శ్రమలో ప్రమాదాలు జరగకుండా పని చేయాలని, జిరో యాక్సిడెంట్ ని నాదంతో బ్బాధ్య తా యుతంగా పని చేయాలని కోరారు. మన లక్ష్యం హానిరహితం అనే పద్ధతుల గురించి సుదీర్ఘంగా వివరించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి తదుపరి జాతీయ భద్రతా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సభలో జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు, సేఫ్టీ డిజిఎం సూర్యనారాయణరాజుతోపాటు అన్ని విభాగాల అధిపతులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామదేవతలకు బోనమెత్తిన రాజాపేట

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో దుర్గమ్మ జాతర పురస్కరించుకుని శనివారం గ్రామంలోని మహిళల కులాల వారీగా గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. డప్పు చప్పులతో బోనంలో నైవేద్యంతో సామూహికంగా గ్రామంలోని వనభోజనాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామపెద్దలు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. వివిధ కారణాల వల్ల ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న వారు, బంధువులు, స్నేహితులు, ఆప్తులు, అన్ని పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దుర్గమ్మ జాతర సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది.

## సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేసిన ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

గుర్రంపోడ్, మార్చి 4, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండలం గుండ్లకుంట గ్రామంలో నూతనంగా సిసి రోడ్లు ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పిడిగం శ్రీను, మండలి శ్రీను, ఎండి లతీఫ్, కొండమీద అశోక్, కృష్ణ, ఆదిరాల యాదయ్య, నల్లగాసు కొండలు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పథకాల సర్వేకు బోడల్‌దిన్న చేరుకున్న ఐఎస్ఎస్ బృందం

నేరేడుచర్లరూరల్ మార్చి 4 ప్రభాతవార్త

గ్రామ పంచాయితీలలో అమలవుతున్న పథకాలు, పరిపాలనపై సర్వే చేయడానికి మర్రి చెన్నారెడ్డి మానవ వనరులకేంద్రంలో శిక్షణ పొందుతున్న భారత గణాంక సేవలబృందం శనివారం సాయంత్రం నేరేడుచర్ల మండలం బోడల్‌దిన్న గ్రామానికి చేరుకున్నారు. ఈ బృందంలో వసుదానపుంజి (ఢిల్లీ), హిమాని స్త్రివేది (ఉత్తర ప్రదేశ్), నీహారికసింగ్ (ఉత్తరప్రదేశ్), రంజనాశ్రేణి (ఢిల్లీ), సుజాతఘోష్ (పశ్చిమబెంగాల్) 5గురు సభ్యుల బృందం వారం రోజుల పాటు సర్వే చేయడానికి రాగా స్థానిక అధికారులు గ్రామపంచాయితీ కార్యాలయంలో వారికి కావలసిన అన్ని ఏరా ్ట్లను పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు జిల్లాలలో సూర ్యపేట, మెదక్, నిర ్మల్, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాలలో 22 బృందాలుగా 22 గ్రామాలలో 112 మంది సభ్యులు సర్వే చేపట్ట నున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా నేడు ఈ గ్రామానికి చేరుకున్నారు. సూర్యపేట జిల్లాలో బోడల్‌దిన్న, కూడలి, బండ్లపల్లి, దీవెనగట్టుతండా, ఎర్రారం గ్రామా లలో సర్వే చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమపథకాలు, అభివృద్ధి పనులు, గ్రామీణ ప్రజల జీవన



విధానం,పరిపాలనపై గ్రామంలో సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు బృందం సభ్యులు తెలిపారు. ఈ బృందానికి జిల్లా పరిషత్ సీఈవో జి.సురేష్, తహసిల్దార్ వి.సరిత, ఎంపిడివోశంకరయ్య, ఎస్ఐ నవీన్‌కుమార్, ఎంపివో విజయకుమారి, రీజనల్ ట్రైనింగ్ మేనేజర్ వి.వెంకటేశ్వర్లు, ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, పలు గ్రామాల కార్యదర్శులు బృందానికి స్వాగతం పలికారు.

# శ్రీవాణి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

నేరేడుచర్లటౌన్ మార్చి 4 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్స వంలోవిద్యార్థి నీ విద్యార్థులు మంత్రులు, జిల్లా, మండలస్థాయి ఉన్నతాధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, వివిధ సబ్జక్ట్‌ల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా వేషధారణలలో నిజమైన పాత్రధారులుగా ప్రదర్శించి అబ్బురపరిచారు. హోంమినిస్టర్‌గా కొణతం సాయిచరణ్‌రెడ్డి, విద్యాశాఖ మంత్రిగా శ్రీనిత, విద్యుత్ శాఖ మంత్రిగా సాయిసిరణ్ తేజ్, ఆరోగ్యశాఖ మంత్రిగా పూజిత, సూర్యపేట జిల్లా కలెక ్టర్‌గా కీర్తన, జాయింట్ కలెక్టర్‌గా కుసుమ చందన, డిఈవోగా చరణ్‌జిత్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్‌గా మధుమిత్ర, ఆర్డీవోగా నమ్రత, ఎమ్మెల్యేగా వర్షిత్‌రెడ్డి, తహసిల్దార్‌గా హారిణి, ఎండివోగా వైష్ణవి, ఎంఈవోగా సాయిసిరిచందన, కరస్పాండెంట్‌గా రిషీక్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులుగా



సాయి స్నేహలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారాంరెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ జిల్లాగా ఏర్పడే వరకు విశ్రమించొద్దు

నేరేడుచర్లటౌన్ మార్చి 4 ప్రభాతవార్త

మిర్యాలగూడ జిల్లాగా ఏర్పాటయ్యేంత వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగించాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి నాయకులు ధూళిపాళ ధనుంజయనాయుడు, జ్వాలా వెంకటేశ్వర్లు, చేగొండ మురళిలు కోరారు. శనివారం నేరేడుచర్లలో మాట్లాడుతూ మిర్యాలగూడ, హుజూర్‌నగర్, నాగార్జునసాగర్ నియోజకవర్గాలను కలిపి మిరా ్యలగూడ కేంద్రంగా నూతన జిల్లాను ఏరా ్టు చేయాలని డిమాండ్ చేశారు. పారిశ్రామికంగా, విద్యాపరంగా అన్ని హంగులు ఉన్న మిర్యాలగూడను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని, రైలు సౌకర్యంతోపాటు విస్తారమై న సాగు భూములు, పరిశ్రమలు ఉన్నాయని, ఆసియా ఖండంలోనే రైస్ మిల్లులకు ప్రఖ్యాతిగాంచిందని, నాగార్జు నసాగర్ సాగునీటి ప్రాజెక్ట్ ఉందని, అతిపెద్ద యాదాద్రి పవర్ ప్లాంట్ ఉందని, మూడు నియోజకవర్గాలు కలిపిసుమారు 9లక్షల జనాభా కలిగి ఉంటుందని, జిల్లా కేంద్రానికి అవసరమయ్యే కలెక్టర్, ఎస్‌పి కార్యాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించేందుకు అవంతీపురం దగ్గర ప్రభుత్వం స్థలం ఉన్నందున మిర్యాలగూడ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరారు. ఈనెల 12న నేరేడుచర్లలో జరగనున్న



మిరా ్యలగూడ జిల్లా సాధన సమితి, నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాల అఖిలపక్ష నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.లక్ష్మి, చిలకరాజు శ్రీను, రావుల సత్యం, ఎల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాసరెడ్డి, రేక ఉపేందర్, ఉల్లెందుల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# సరైన పత్రాలు లేకుండా రోడ్డెక్కారో .. వాహనాలు సీజ్..

దామరచర్ల మార్చి 4 ప్రభాతవార్త

సరైన పత్రాలు లేని, సకాలంలో టాక్స్‌లు చెల్లించని వాహనాల భరతం పట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా నెలరోజులపాటు ప్రత్యేక తనిఖీ బృందాలు స్పెషల్ డ్రైవ్ చేసి పట్టుకుంటున్నట్లు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గంటా రవీందర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే లక్షలాది వాహనాలు సకాలంలో టాక్స్‌లు చెల్లించకుండా రోడ్లమీద తిరుగుతున్నాయని, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండానే మైనర్లు కూడా వాహనాలతో రోడ్లపై తిరుగుతున్నారని, ముఖ్యంగా మినీ గూడ్స్ వాహనాలు, వ్యవసాయానికి ఉపయోగించాల్సిన ట్రాక్టర్లను కమర్షియల్‌గా ఉపయోగిస్తూ ప్రభుత్వ ఆ దాయానికి గండి కొడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 82,900ల ట్రాలీలు, 1 లక్ష 12 వేల మినీ వాణిజ్య వాహనాలు సకాలంలో పన్నులు చెల్లించకుండానే రోడ్లపై తిరుగుతున్నాయని, రాష్ట్రంలో ఉన్న పట్టణాలు, మండల కేంద్రాలతో పాటు మారుమూల పల్లెలలో కూడా తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారి భరతం పడతామని అన్నారు. ముఖ్యంగా రైతులు వ్యవసాయానికి వినియోగించాల్సిన ట్రాక్టర్లను వాణిజ్యానికి(ఇసుక), మట్టి తోలకాలు, జనాన్ని తరలించుకుపోవడం తదితరాలకు వినియోగిస్తూ దొరికిపోతే ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ జరి గిన నాటి నుండి పట్టుబడిన తారీఖు వరకు పన్నులు



వసూలు చేస్తామని, దీనికితోడు డ్రైవింగ్ లైసెన్స్, వాహనం ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ ఇందులో ఏ పత్రాలు సక్రమంగా లేకపోయినా భారీ జరిమానాలతోపాటు వా హనాలను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ అంశాన్ని వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల లో విస్తృతంగా ప్రచారం చేయడం జరుగుతుందని, ఇప్పటికైనా వాహనదారులు జాగ్రత్త వహించి అన్ని పత్రాలను సరి చేసుకోవాలని కోరారు.

# పోడు భూముల రీ సర్వే చేయాలంటూ కాంగ్రెస్ ఆందోళన

దామరచర్ల మార్చి 4 ప్రభాతవార్త

ప్రభుత్వం చేపట్టిన పోడు భూముల పట్టాల పంపిణీలలో ఏకపక్షంగా జరిగిన అవకతవకలపై రీసర్వే చేపట్టాలంటూ దామరచర్ల మండలకే ం ద్రంలో శనివారం మిరా ్యలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తులలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో ఎఫ్ఆర్‌సి కమిటి అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించి నిజమైన లబ్దిదారులకు అన్యాయం చేశారన్నారు. 2005కు పూర్వం క బ్జాలో ఉన్నవారికి మాత్రమే పోడు పట్టాలు పంపిణీ చేయాల్సి ఉండగా నిబంధనలు తుంగలోతొక్కి 2019 నుండి కబ్జాలో ఉన్నవారికి సైతం పోడు పట్టాల లబ్దిదారుల లిస్ట్‌లో చేర్చి నిజమైన వారికి మొండిచేయి చూపించారని ఇ ప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి క్షేత్రస్థాయిలో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించడంతోపాటు రీసర్వే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ నార్కట్‌పల్లి –అద్దంకి రహదారిపై బైఠాయించారు. సమాచారం అందుకు న్న వాడపల్లి పోలీసులు అక్కడకు చేరుకొని నిరసన విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చల్లా అంజిరెడ్డి, బంటు కిరణ్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాలం వెంకన్నయాదవ్, ధనావత్ సిద్ధునాయక్, నాగునాయక్, జా కీర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటి సభ్యులుగా ధీరావత్ శ్రీను, మాళోతు వినోద్‌నాయక్‌లు

దామరచర్ల మార్చి 4 ప్రభాతవార్త





తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటి సభ్యులుగా మండలానికి చెందిన ధీరావత్ శ్రీనునాయక్, మాళోతు వినోద్‌నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శనివారం తెలిపారు. ఈనెల 1, 2 తారీకుల్లో మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర మహాసభలలో వివిధ జిల్లాలనుండి 350 మంది గిరిజన నాయకులు హాజరుకాగా రాష్ట్ర అధ్య క్షులుగా ధర్మానాయక్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.శ్రీరాంనాయక్‌లతోపాటు 57 మందితో రాష్ట్ర కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కావాలని, గిరిజ న అభివృద్ధి కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని, బ్యాంకులకు సంబంధం లేకుండా ట్రైకార్ లోన్లు ఇవ్వాలన్న సమస్యలపై భవిష్యత్‌లో తీవ్రంగా ఉద్యమిస్తామన్నారు. వారికి పలువురు అభినందనలు తెలిపారు.

# వంటా వార్పు

నేరేడుచర్లటౌన్ మార్చి 4 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచాలని నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష శనివారం 6వ రోజుకు చేరుకుంది. 243, 244, 250, 253, 358, 414, 479 సర్వేనెంబర్‌ల్లో గల ప్రభుత ్వ భూమిని నిరుపేదలకు పంచాలని చేస్తున్న నిరసనలో భాగంగా నేడు తహసిల్దార్ కార్యాలయంఆవరణలో వంటా వార్పు చేసి రహదారిపై భోజనాలు చేశారు. బిజెపి నేతల మద్దతు ..పేదలకు ఇండ్లస్థలాలు ఇచ్చి డబల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేస్తూ నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన దీక్షకు శనివారం బిజెపి పార్టీ ఆధ్వర్యం లో మద్దతు తెలిపి దీక్షలో కూర్చున్నారు. మద్దతు తెలిపిన వారిలో బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు, మండల అధ ్యక్షులు పార్తనబోయిన విజయ్‌కుమార్, పట్టణ అధ్యక్షులు జూలూరి అశోక్, మండల, పట్టణప్రధాన కార్యదర్శులు కొణతం నాగిరెడ్డి, దిద్దకుంట్ల విజయరెడ్డి, రాజేష్‌రెడ్డి, తాటికొండ పరమేష్‌రెడ్డి, చంచల కిరణ్, దేవిరెడ్డి నాగిరెడ్డి, కాల్వ సైదులు,పుల్లెంల సతీష్, కాంపెల్లి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి సేవలో ప్రముఖులు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని శనివారం హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కుటుంబ సభ్యులతో విచ్చేసి దర్శించుకుని ప్రత్యేక పూజలు ఏశారు. ప్రధానాలయంలో స్వర్ణపుష్పార్చన, అష్టోత్తర పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఆలయ అర్చకులు వేద





ఆశీర్వచనాలు చేశారు. ఆలయ ఏఈఓ రామ్మోహన్ అభిషేక లడ్డు ప్రసాదం అందించారు. అదేవిధంగా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేద ఆశీర్వచనాలు చేసిన అనంతరం స్వామివారి ప్రసాదాన్ని అందించారు.

# మార్పు కోరుతున్న వారికి మంచి ప్రత్యామ్నాయం ఏవీఎన్‌రెడ్డి

**రాజపేట ప్రభాతవార్త:**

మార్పు కోరుకుంటున్న ఉపాధ్యాయ, అధ్యాపక వర్గానికి మంచి ప్రత్యామ్నాయం టీపీయుఎస్ బలపర్చిన ఏవీఎన్‌రెడ్డి అని తపస్ రాష్ట్ర అదనపు కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవిఎన్ రడెడ్డి ప్రచారంలో భాగంగా శనివారం రఘునాదపురం జి.ప.ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా కోరారు. ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా సంక్షోభం ఉన్నదని, ఉపాధ్యా లోకం మద్దతు పలకాలని ఆయన ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులకు రావాల్సిన ప్రమోషన్లు, బదిలీలు, బెనిఫిట్స్ కూడా ఎన్నికలు వచ్చినప్పుడే గుర్తు రావడం విచారకరం. ఈ ఎన్నిక ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీల పని విధానానికి రిఫరెండం అని, రోజురోజుకు విద్యారంగ ప్రమాణాలు దిగజారి పోతున్నాయని అన్నారు. ఉపాధ్యా ఉద్యోగులకు ప్రతి నెల 10వ తేదీ వరకు వేతనాలు చెల్లించక పోయినా అడిగే నాధుడే కరువయ్యారని విమర్శించారు. మేధావులైన ఉపాధ్యాయ మిత్రుల ఆలోచించి ఓటు వేయాలని, 317జీఓ వచ్చినప్పుడు జాడ కూడా లేని, ఉపాధ్యాయ ఆత్మ గౌరవాన్ని ప్రభుత్వము దగ్గర తాకట్టు




పెట్టిన ఎమ్మెల్సీలకు తగిన గుణపాఠం చెపాపలని ఆయన పిలుపునిచ్చారు. ఏవీఎన్‌రెడ్డి గెలిచిన అనంతరం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంతోపాటు, టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి ఉపాధ్యాయులందరికీ అన్ని వేళలా అందుబాటులో ఉంటారని తపస్ జిల్లా నాయకులు పెసరు లింగారెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు విద్యారంగ అభివృద్ధికి పాటు పడే ఏవీఎన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైని వెంకటేశ్వర్లు, గౌరీ శంకర్, గిరి ప్రసాద్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న రాజాపేట విద్యార్థికి సత్కారం

**రాజాపేట ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం(ఎఫ్‌పీఎస్‌టీ) వారు నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభా అన్వేషణ పరీక్షలో రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి బొల్ల సంజయ్ కుమార్ రెడ్డి ప్రథమ స్థాయిలో నిలచి, రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీలలో పాల్గొన్న సందర్భంగా సంజయ్‌కుమార్‌రెడ్డిని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా పరిపాలన అధికారి పమేలా సత్పత్తి మెమొంటో, ప్రశంసా పత్రం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ కె.నారాయణరెడ్డి, ఇతర జిల్లా అధికారులు, ఎంఈఓ జంగిటి కృష్ణ, ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షులు బుసాన్న రమేష్, ఇతర సభ్యులు విద్యార్థిని అభినందించారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు




బూరుగు మహేందర్‌రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ పాండరి, ఫిజికల్ సైన్స్ టీచర్లు ఇప్ప సంజీవులు, దుడక జానయ్యలు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## పేదలకు ఉచితంగా వైద్యం అందించేందుకే ఆయుష్మాన్ భారత్

**ఆలేరు, మార్చి 4, ప్రభాతవార్త:**



పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం కోసమే ప్రధాని నరేంద్ర మోడీ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టారని బీజేపీ ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక కురుమ సంఘం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ఉచితంగా ఆయుష్మాన్ భారత్ ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వినియోగించుకోవాలని తప్పకుండా ఎన్రోల్ చేసుకోవాలని కోరారు. ఈ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తిస్తుందని కావున పేద ప్రజలు మధ్యతరగతి ప్రజలు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

**చింతపల్లి,మార్చి 4,ప్రభాతవార్త:**



విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని సెంటిమేరి స్కూల్ ప్రిన్సిపాల్ జాంగీర్ అన్నారు. శనివారం కుర్మేడ్ గ్రామంలోని సేంటిమెరీ స్కూల్ 12 వార్షికోత్సవం సందర్భంగా ఆటపాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ పిల్లల చదువులో తల్లిదండ్రుల పాత్ర కీలకమని , వారిపట్ల శ్రద్ధ తీసుకుంటే ఉత్తమ విద్యార్థులుగా తయారు అవుతారని అన్నారు. చదువును కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. వివిద పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఎంఈవో గురువారావు, కుర్మేడ్ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి ప్రసాద్, ఎంపిటిసి శ్వేత శ్రీశైలం గౌడ్, స్కూల్ బిల్డింగ్ ఓనర్ , ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాస్, శాంతినికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డాన్స్ మాస్టర్ గౌస్‌బాబా, నర్సింహాపురం ఉప సర్పంచ్ సంతోష, కరస్పాండెంట్‌లు యాట సత్యనారాయణ,మిమిక్రి మాస్టర్ మల్లెల సుదాకర్, స్కూల్ యాజమాన్యం , పిల్లలు , తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంపాలన దినోత్సవం

**చిట్యాలరూరల్, మార్చి 4, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల, వనిపాకల గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో శనివారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు విద్యాబోదన చేయగా, పలువురు విద్యార్థులు అధికారులుగా, అనదికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సైదులు, కౌసల్య, సర్పంచులు జనగాం రవీందర్‌గౌడ్, మేడి లింగమ్మనర్సింహా, విద్యాకమిటీ చైర్మన్లు జోగు లావణ్య లింగస్వామి, మేడి ఉపేందర్, ఉపాధ్యయులు శ్రీనివాస్‌లు, ఆంజనేయులు, కిరణ్‌కుమార్, కాటమయ్య, లింగారెడ్డి, స్వరూప, జ్యోతి, శకుంతల, మౌనిక, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**మోతె, మార్చి 4, ప్రభాతవార్త:**



విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రధానోపాధ్యాయులు రామ నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఒక రోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా విద్యాభోదన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యత చాలా గొప్పదన్నారు. ప్రతి విద్యార్థి యొక్క భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మించబడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఇష్టపడి పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసరాల అందజేత



**నార్కట్‌పల్లి, మార్చి 4 ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో ఇటీవలి మృతి చెందిన రామోజు బ్రహ్మయ్య కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బతుత్ల ఉషయ్య 100 కేజీల బియ్యాన్ని మరియు నిత్యావసర సరుకులను స్థాణిక నాయకుల ద్వారా అందజేశారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజి సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, ఉపసర్పంచ్ వెల్లెంల గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు సోమనబోయిన యాదయ్య, చెరుపల్లి వెంకటేశం, విశ్వనాధుల రాము, చాడ రాజు రెడ్డి, విశ్వనాధుల


# పేద ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

### జోరుగా సాగుతున్న వలసలు పర్వం

### .బిఆర్ఎస్‌పార్టీలో చేరిన 120మంది వివిధ పార్టీల నాయకులు

దేవరకొండ,మార్చి 4,(ప్రభాతవార్త):

బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు,రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీకి చెందిన నేతలు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్నారని దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన 120మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి తమ పార్టీలోనికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు , రాష్ట్ర అభివృద్ధి చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.100రూపాయలు చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది, మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి 2లక్షలరూపాయలు అందజేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పట్టణాలు,,గ్రామాలు అభివృద్ధి చెందాయని,అన్ని వర్గాలవారికి న్యాయం చేస్తుందని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణ , నిబద్ధతతో పనిచేయాలని , దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు,బిఆర్ఎస్



మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు,యువజన విభాగం మండల అధ్యక్షులు ఉజ్జిని నర్సింహారావు, వింజమూరి రవి, ఉజ్జిని రఘురావు, ఉడుత అక్రమ్ యాదవ్,వేముల రాజు, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, శివర్ల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు అందించడమే ముఖ్య మంత్రి లక్ష్యం

### .ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ,మార్చి 4,(ప్రభాతవార్త):

పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు అందించడమే ముఖ్య మంత్రి కెసిఆర్ లక్ష్యం అని దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ,చింతపల్లి , పిఏపల్లి మండలాలకు చెందిన 58జివో ద్వారా పంపిణి చేస్తున్న ఇండ్ల స్థలాల పట్టాలను ఎమ్మెల్యే రవీంద్రకుమార్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు , పట్టాలు అందించిన ఘన ముఖ్యమంత్రి కెసిఆర్‌దిఅని, పెరిగిన సంపద పేద ప్రజలకు అందించాలనేది ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయనకోరారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీలకతీతంగా డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిని చేయడం జరిగిందని అన్నారు. బిజెపి పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మవద్దని



అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా, రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య, ఉజ్జిని విద్యాసాగర్ రావు, వైస్ చైర్మన్ రహత్ అలీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, పొన్నబోయిన సైదులు, వేముల రాజు, చిత్రం ప్రదీప్,తౌఫిక్ ఖాద్రి, ఇలియాస్, బొడ్డుపల్లి కృష్ణ, తహసీల్దార్‌లు , అధికారులు ,పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీభవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

చింతపల్లి,మార్చి 4,(ప్రభాతవార్త):

నల్లగొండ జిల్లా చింతపల్లి మండల పరిధిలోని వెంకటంపేట(తిదేడు) గ్రామంలో కొలువుదీరిన శ్రీశ్రీభావాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండిప్రారంభం కానున్నాయి.ఈ నెల 5 ఆదివారం నుండి 10 వ తేదీవరకు వివిధ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటి నిర్వాహకుల సర్వం సన్నద్ధం చేశారు. జాతర సందర్భంగా శనివారం తిదేడు గ్రామంలో గోడ పోస్టర్లు, కరపత్రాలను తిదేడు గ్రామ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే దైవంగా కొంగు బంగారమై గ్రామ సమీపంలో గుట్టపై వెలిసి ఉన్న ఈ దేవాలయ వార్షికోత్సవాలు ఆనాటినుండి నేటివరకు వేలాది మంది భక్తుల నడుమ ఎంతో వైభవంగా గ్రామస్తులతో కలిసి నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ ప్రజలు,దాతల సహకారాలతో వివిధ ఉత్సవ కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధం అయినట్టు ఆయన పేర్కొన్నారు.ఈ ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలు జయప్రదం చేయాలని ఆయన కోరారు.మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు ఈబ్రహ్మోత్సవాలకు హాజరుకానున్నారని



దేవాలయ ఉత్సవ కమిటి నిర్వాహకులు పేర్కొన్నారు. వేలాదిగా భక్తులు తరలి రావాలని, స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రమణారావు, పురోహితులు కృష్ణమూర్తి శర్మ, మాజి సర్పంచ్‌లు శ్రీనివాస్ యాదవ్,దాసరి శ్రీనివాస్ యాదవ్,మర్రి పాండు రంగారావు, కొరివి యాదగిరి, సోనాగంటి కృష్ణమాచారి, రావు వెంకటనర్సింహారావు, కొరివి రాధా కృష్ణ, లక్ష్మీపతి ,అశోక్, రవి, గునమోని శ్రీను, కాయితి వెంకటరెడ్డి, అంజయ్య, సైదులు, మురళి, ద్రోణాచారి, రాజశేఖర్, శివర్ల శంకర్‌యాదవ్,ఐతమోని వెంకటయ్య, మల్లయ్య , సైదులు, భిక్షం, శంకర్, గ్రామ ప్రజలు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# 200 రోజులుగా ... నిత్యజాతీయ గీతాలాపన

నార్కట్‌పల్లి, మార్చి 4 (ప్రభాతవార్త

75 వసంతాల స్వాతంత్ర్యం సందర్భంగా నిత్య జాతీయ గీతాలాపన సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి సహకారంతో ప్రతి రోజు నార్కట్‌పల్లిలో నిర్వహిస్తున్న నిత్యజాతీయ గీతాలాపన కార్యక్రమం 200 రోజులుగా దిగ్విజయంగా కొనసాగుతుంది.శనివారం 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వాహకులు తమకు సహకరిస్తున్న గ్రామస్తులు మరియు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆర్థికంగా తమకు సహకరించిన ఎంపిపికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ గీతాలాపన అనంతరం మిఠాయిలు పంచారు.(.జాతీయ పతాకాన్ని ధరించి ప్రధాన కూడలిలో జనగణమన సామూహికంగా ఆలపిస్తున్నారు. ప్రజ ప్రజాప్రతినిధుల సహకారాలు ఇలా గే ఉండాలని మండల జనగణమన ఉత్సవ సమితి బాధ్యులు అన్నారు. ఉత్సవ సమితి బాధ్యులు సాదత్ అలీ,



పల్లెర్ల నాగరాజు, దాచేపల్లి రంగయ్య, అంజిరెడ్డి,పాలా వ్రయి భాస్కర్‌రావు,ఇడుకుళ్ళ భిక్ష మ య్య, రాజేందర్,సత్యనారాయణ, పసునూరి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# డిబిసిడిఓని తక్షణమే సస్పెండ్ చేయాలి

దేవరకొండ,మార్చి 4,(ప్రభాతవార్త):



కలెక్టర్ కార్యాలయంలో ఉన్న బిసి సంక్షేమ శాఖలో మరో అవినీతి తిమింగలం బయట పడిందని భారత విద్యార్థి ఫెడరేషన్ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బూడిగ వెంకటేష్ అన్నారు. శనివారం దేవరకొండ డివిజన్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి ,వెనుకబడిన తరగతుల విద్యార్థులు చదువుకునే జిల్లాలోని సుమారు 42 బిసి గృహాలలో ఉన్న 42వందలమంది విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యార్థుల చదువుపై శ్రద్ధపెట్టాలని ప్రభుత్వం అదనపు ఖర్చులకోసం అందించే సాయం పక్క దారి పడుతోందని ఆరోపించారు. అందుకే సంక్షేమ వసతి గృహాలు అభివృద్ధికి నోచుకోవడంలేదని, అవినీతి అధికారులు వుండటం కారణంగా సరైన వసతులు లేవని అన్నారు. దీంతో హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే ఈస్థాయిలో అవినీతి జరుగుతుంటే కిందిస్థాయిలో ఏవిధంగా జరుగుతుందోనని ఆందోళన చెందారు. హెచ్‌డబ్లూఓలు చిన్న చిన్న పొరపాట్లు చేస్తేమెమోలు జారీ చేసి సస్పెండ్ చేసే డిబిసిడివో పుష్పలతరెడ్డి వసతి గృహాల అభివృద్ధికోసం వచ్చిన బడ్జెట్‌తో ఆమె బాగుపడింది తప్ప హాస్టల్ విద్యార్థులకు బాగుపడిందిలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అవినీతి అక్రమార్కులపై సమగ్ర విచారణచేపట్టి తక్షణమే సస్పెండ్ చేయాలని వెంకటేష్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్, రాహుల్, బాబులాల్, వేణు, కొండల్, సతీష్,శ్రవణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# లింగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నార్కట్‌పల్లి, మార్చి 4 (ప్రభాతవార్త

మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన మేకల లింగయ్య



అనారోగ్యంతో మృతి చెందగా మాజి సర్పంచ్ నేతగానికి కృష్ణ ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కాంగ్రెస్ పార్టీ తరపున రూ.10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు.నివాళులు అరి ్పంచిన వారిలో జిల్లా నాయకులు రేగట్టె నవీన్ రెడ్డి, దేవస్థాన మాజి చైర్మన్ పున్నపురాజు యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, వార్డు సభ్యులు కూకుట్ల ధనమ్మ చంద్రయ్య, గంట శేఖర్, పార్టీ నాయకులు దొడ్డి కుమార్, బండ వెంకన్న, బాలం మల్లేష్, కూకుట్ల శ్రీకాంత్, కట్ట సాయి, తీగల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నాగరాజు కుటుంబానికి మాజి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, మార్చి 4 (ప్రభాతవార్త



నార్కట్‌పల్లి గ్రామానికి చెందిన దూదిమెట్ల నాగరాజు ఇటీవలి మరణించగా నకిరేకల్ మాజిశాసన సభ్యులు వేముల వీరేశం అందించిన ఆర్థిక సమాయం అందజేశారు మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్.శనివారం నాగరాజు నివాసంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అరి ్పంచి వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు.ఆర్థిక సహాయాన్ని అందజేసిన వారిలో తొండల్‌వాయి సర్పంచ్ బింగి కొండయ్య, మాజి సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, వేముల నర్సింహ్మ, మట్టిపల్లి శ్రీనివాస్, వీరన్న యువసేన అధ్యక్షులు మాదాసు నర్సింహ్మ, ఈటబోయిన మహేష్,బింగి మహేష్, మెడబోయిన రాంబాబు, మర్రి లింగస్వామి, మంద యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వశిష్ట స్కూల్ యజమాన్యం, ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

**తిరుమలగిరి 04 ప్రభాతవార్త**

మున్సిపాల్టీ కేంద్రంలోని వశిష్ట హైస్కూల్ యజమాన్యంపై ఎంఈఓ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ డిమాండ్ చేశారు. శనివారం ఎంఆర్‌సి భవనం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వశిష్ట స్కూల్లో చదువుతున్న మామిడాల గ్రామానికి చెందిన 9వ తరగతి తండు జాహ్నవి, 7వ తరగతి విద్యార్థి తండు దినేష్ యాదవ్ విద్యార్థులను వశిష్ట స్కూల్ యజమాన్యం అధిక ఫీజుల కోసం హింసిస్తున్నారని చెప్పారు. విద్యార్థులను హింసించొద్దని తల్లిదండ్రులు అడిగితే మర్యాద ఇవ్వకుండా బూతులు తిట్టారని, తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాల మాన్పించి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారని చెప్పారు. విద్యార్థుల టి.సి, స్టడీ సర్టిఫికెట్లు అడిగితే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఈ విషయంపై ఎంఈఓ శాంతయ్యకు ఫిర్యాదు చేసిన ప్రైవేట్ పాఠశాలల యజమాన్యంతో కుమ్మక్కై గత ఆరు నెలలుగా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలలపై కనీస పర్యవేక్షణ కూడా నిర్వహించడం లేదని ఆరోపించారు. ఎస్ఎస్ శివకుమార్ చొరవ తీసుకోని సమస్య



పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తండ్రి తండు యాకసోములు, ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు నరేష్, సంతోష్, గణేష్, రషీద్, యశ్వంత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి, భయం లేకుండా పరీక్షలు రాయాలి

**తిరుమలగిరి 04 ప్రభాతవార్త**




విద్యార్థులు ఒత్తిడి, భయం లేకుండా ఆసక్తితో, పట్టుదలతో కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శనివారం తిరుమలగిరి మున్సిపాల్టీలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్లో తిరుమలగిరి, నాగారం మండలాల్లోని వివిధ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సుమారు 700 మందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి భవిష్యత్తులో ఉన్నతంగా స్థిరపడతారని, ప్రతి ఒక్కరు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, ఎంపిడిఓ ఉమేష్‌చారి, జిల్లా సెక్టోరియల్ అధికారి జనార్ధన్, తిరుమలగిరి, నాగారం మండలాల విద్యాధికారులు శాంతయ్య, బాలు, సబ్జెక్టు రాష్ట్ర నిపుణులు మంగారెడ్డి, చారి, పవిత్ర, మూర్తి, రాంసుధీర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి భవిశ్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించాలి

**రామన్నపేట, మార్చి4 ప్రభాతవార్త**

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి భవిశ్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ప్రదీప్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి చందన సూచించారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం విద్యార్థులకు లీగల్ అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అసాంఘిక చర్యల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సామాజిక, రాజకీయ అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని భవిష్యత్తులో తమ లక్ష్యాన్ని సాదించుకునేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. మహిళల అభ్యున్నతికి రూపొందించిన చట్టాల పట్ల, హక్కుల పట్ల అవగాహన పెంచుకొని కుటుంభ సభ్యులకు, పరిసర మహిళలకు అవగాహన కల్పించాలని కోరారు. జాతీయోద్యమంలో పాల్గొన్న మహిళా నాయకుల చరిత్రలు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలను అదిరోహించిన




మహిళామనుల చరిత్రలను అధ్యయనం చేసి వారు సాధించిన విజయాలను ఆదర్శంగా తీసుకోవాలని వారు సూచించారు. రామన్నపేట బార్ అసోసియేషన్ కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎం.ఎ మజీద్, డేవిడ్, జగత్, మామిడి వెంకట్‌రెడ్డి, బాలరాజు, దినేష్, శ్రవణ్, స్వామి, రామన్నపేట ఎస్ఐ లక్ష్మయ్య, పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జె.మణి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బండ్లపల్లికి చేరిన ఐఏఎస్ అధికారుల బృందం

**తిరుమలగిరి 04 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని బండ్లపల్లి గ్రామానికి ట్రెనింగ్ ఐఏఎస్ అధికారులు శనివారం చేరుకున్నారు. వారికి మండల తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపిఇడిఓ ఉమష్‌చారి స్వాగతం పలికారు. వారు వారం రోజులు గ్రామంలోనే బస చేసి జరుగుతున్న ప్రభుత్వ పథకాల అమలు అభివృద్ధి పనులు, అందులో భాగంగా మహిళ సంఘాలతో సమావేశాలు, మహిళ జీవనోపాధిపై తెలుసుకోనున్నారు.

# పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం

**నల్లగొండ అర్బన్, మార్చి4, ప్రభాతవార్త :**



నల్లగొండ నియోజకవర్గంలో ఈరోజు వివిధ కారణాల రిత్యా చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం ఇస్తూ అండగా ఉంటున్నా బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్ ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ 8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ కనగల్ మండలం చర్లగౌరారం చెందిన ఇంజిమూరి అశోక్ కుటుంబానికి రూ. 10వేలు, నల్లగొండ మున్సిపాలిటికి 4వవార్డు రాంనగర్‌కి చెందిన అన్నపూరి ఎల్లమ్మ కుటుంబానికి రూ. 10వేలు, నల్లగొండ మున్సిపాలిటీ 2వ వార్డు పానగల్‌కి చెందిన పులిమామిడి బిక్షమయ్య కుటుంబానికి రూ. 10వేలు ఈరోజు మొత్తం రూ. 30వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో మాజి ఎంపిటిసి బోయపల్లిజానయ్య గౌడ్, మెరుగు శ్రీకాంత్, అన్నపూరి నాగరాజు, సుంకరబోయిన నాగరాజు, మల్లికంటి సంతోష్, మాజీ సర్పంచ్ వెంకన్న, గజ్జి మురళి, చింతల బ్రాహ్మయ్య మరియు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా ఉండే టిడిపిని ఆశీర్వదించాలి

**మర్రిగూడ, మార్చి 4 ప్రభాతవార్త**

పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉండే టిడిపిని ప్రజలంతా ఆశీర్వదించాలని టిటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్యయాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ మహిళలు బొట్టు పెట్టి నాయకులు తెలుగుదేశం పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం తరువాతనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. వృద్ధాప్య పెన్షన్, పక్కా గృహాల నిర్మాణం, ఉచిత విద్యుత్, రూ. 2లకు కిలో బియ్యం లాంటి పథకాలు దేశంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హయాంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ చేసినవేనన్నారు. బీసీలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించి తెలంగాణ ప్రాంతంలో ఆత్మగౌరవంగా జీవించే విధంగా చేసిన పార్టీ టిడిపి అన్నారు. ఉమ్మడి జిల్లాతో పాటు ఫ్లోరోసిస్ ప్రాంతమైన మునుగోడు నియోజకవర్గానికి కృష్ణా జలాలను తాగు నీరుగా



ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఎన్‌టిఆర్ పెట్టిన చంద్రబాబు రూపుదిద్దిన తెలంగాణలో బీసీలకు అంకితం చేసిన తెలుగుదేశం పార్టీని రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మక్కెన అప్పారావు, దోమల వెంకటయ్య, రావెల ఆంతోని, మొగుదాల పార్వతమ్మ, పగడాల లింగయ్య, పుప్పాల యాదయ్య, ముద్దం శ్రీనివాస్‌గౌడ్, ఉప్పునూతల సుగుణమ్మ, కాసర్ల అంజయ్య, వంగాల సత్యనారాయణరెడ్డి, చిన్నపంగ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీటీసీ పకీర్ రాజేందర్‌రెడ్డి నిరసన

**బొమ్మలరామారం ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల సర్వసభ్య సమావేశంలో జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఎదుట బీజేపీ పకీర రాజేందర్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. గతంలో రైతులకు రూ.1 లక్ష రుణమాఫీ అని మాట తప్పిన ప్రభుత్వం వెంటనే రైతు రుణమాఫీ అమలు చేయాలని, ప్రభుత్వం మాట నమ్మి రుణాలు



తెచ్చిన రైతులకు ఇప్పుడు లక్ష మీద 80 నుండి ఆపైన మిత్తి అయిందని వెంటనే ప్రభుత్వం రైతుల బాధలు తీర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం యోజక ప్రధానమంత్రి పసల్ బీమా యోజనని అమలు చేయాలని రైతు బంధు ఇస్తామని గొప్పలు చెప్పే ప్రభుత్వం రైతులు ఆత్మహత్యలు మాత్రం ఆపడం లేదని అన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గొప్పలు తప్ప ఏమి లేదని గతంలో ఎరువుల ఉచితంగా అన్ని చెప్పి మాట తప్పరని, ఉచిత 24 గంటల విద్యుత్ అంటు రైతులు మభ్య పెట్టారని, తెలంగాణలోని ఏ గ్రామానికి వెళ్లిన 3 ఫెస్ విద్యుత్ సరిగా రావడం లేదు అని నేను నిరూపించడానికి సిద్ధమని సవాల్ విసిరారు. అదే తిరుగు డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు ఇచ్చారో శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ చేశారు.

# ఉపాధిహామి పనులను పరిశీలించిన ఎంపిడివో

**పెద్దఅడిశర్లపల్లి, మార్చి04, ప్రభాతవార్త:**

మహాత్మగాంధి జాతీయ ఉపాధిహామి పథకంలో కొనసాగుతున్న పనులను ఎంపిడివో మోహన్‌రెడ్డి, ఎపివో శ్రీనివాస్ నాడు మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో కొనసాగుతున్న ఉపాధిహామి పనులు, నర్సరీలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామంలోను కూలీలు ఉపాధిహామి పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాలలో కూలీలు అధిక సంఖ్యలో పనులకు వచ్చే విధంగా పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు కూలీలకు అవగాహన కల్పించి చూసుకోవాలని అన్నారు, గ్రామంలో ప్రజలు ఎలాంటి మొక్కలు కోరుకుంటున్నారో, అవే మొక్కలను పెంచాలని అలా చేస్తే ప్రజలు మొక్కలను ఇష్టంగా పెంచుతారని అప్పుడే ప్రభుత్వం లక్ష్యం వందశాతం నెరవేతుందని తెలిపారు. గ్రామ పంచాయతీలోని నర్సరీలోని మొక్కల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సంబందించిన అది. కారులకు సలహాలు, సూచనలు చే యడం జరిగింది, వేసవి కాలం దృష్ట్యా హరితహారం క్రింద నాటిన మొక్కలు ఎ ం డి పో కుండా క్రమం తప్పకుండా నీరు పోయాలని సం బం



దించిన అధికారులకు సూచించారు. అదేవిధంగా మండలంలోని ఉపాధిహామి కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నర్సరీ పనుల విషయంలో సంబందించిన అధికారులు నిర్లక్ష్యం చేయకుండా త్వరగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ ఎపివో శ్రీనివాస్, ఇంచార్జీ ఈసీ దశరధరెడ్డి, టిఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంటులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత జైలుకు పోవడం ఖాయం

మునుగోడు, మార్చి 4 ప్రభాతవార్త

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కెసిఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవిత రేపో మాపో జైలుకు పోవడం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని తెలుగు వారి గొప్పతనం ప్రపంచానికి తెలిసేలా స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకై నేను పోరాటం చేస్తున్నానని, రేవంత్, కెటిఆర్‌లు కలిసి నన్ను ఎదుర్కోలేక దుష్ప్రచారం చేస్తున్నారని దమ్ముంటే నా అవినీతిని రుజువు చేయాలని ఆయన సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నదని, మునుగోడు ఎన్నికల్లో తెలిసిపోయిందన్నారు. టిఆర్ఎస్ విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడి గెలిచిన సంగతి అందరికీ తెలిసిందేనన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం లేదని, కుటుంబ పాలన నడుస్తుందన్నారు. కుటుంబ పాలనను దించడానికి మోదీ, అమిత్‌షా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిలో చేరి కెసిఆర్‌కు వ్యతిరేకంగా యుద్ధం చేసి నైతికంగా గెలిచానని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజాస్వామ్య పునరుద్దరణ కోసం మోదీ, అమిత్‌షా నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కెటిఆర్, రేవంత్‌లకు దమ్ముంటే తన అవినీతిని రుజువు చేయాలని, నన్ను కొనే శక్తి ఇంకా పుట్టలేదన్నారు. మద్యం కుంభకోణంలో కవిత జైలుకు వెళ్లడం ఖాయమన్నారు.

# అంగన్వాడీలో అన్నప్రాసన

చండూరు,మార్చి 4,ప్రభాతవార్త:



చండూరు మండల పరిధిలోని కోటయ్య గూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు శనివారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ మేకల వెంకన్న హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు చిన్నారులు,గర్భిణీలకు అందించే పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని అన్నారు. 6,7నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలతో పాటు అదనంగా ఆహారం అందించాలని అంగన్వాడీ కేంద్రాలలో అందించే పాలను పిల్లలకు తప్పకుండా అందించాలని తెలిపారు.సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే బాలామృతం ఎంతో బలవర్ధకమైనదని అన్నారు.చిన్నపిల్లకు 100గ్రాముల చొప్పున25రోజులు క్రమం తప్పకుండా ఇవ్వాలని అన్నారు. 6,7నెలలు నిండిన చిన్నారి అనుశ్రీకి అన్నప్రాసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వి.సునీత,నరసమ్మ, ఏఎఎన్ఎం. ఏ.లక్ష్మి, జి.భవాని, పాల్గొన్నారు.

# భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా పరిహాసం ఆడుతున్న ప్రభుత్వం

కొండమల్లేపల్లి,మార్చి 4,ప్రభాతవార్త:



గొట్టిముక్కల ప్రాజెక్టు భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం పరిహాసం ఆడుతుందని బహుజన సమాజ్‌వాది పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ రమావత్ రమేష్ నాయక్ అన్నారు.శనివారం ప్రాజెక్టును సందర్శించడానికి వెళ్లిన వారిని పోలీసులుఅడ్డుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. అనంతరం భూనిర్వాసితులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఇప్పటివరకు తమకు ఎలాంటి ఎలాంటి నష్ట పరిహారం అందించకుండా ప్రాజెక్టును పోలీస్ బందోబస్తుతో పూర్తి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అడిగినవారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. రమేష్ నాయక్ మాట్లాడుతూ ప్రజల పక్షాన ఉండాల్సిన ప్రభుత్వం వారికి నష్ట పరిహారం ఇవ్వకుండా , భయభ్రాంతులకు గురి చేస్తూ ఉందని అన్నారు. గొట్టిముక్కల ప్రాజెక్టుకింద భూములు కోల్పోతున్న రైతులకు ఆర్అండ్ ఆర్ ప్యాకేజి ఇప్పటివరకు అందలేదని ,ప్రాజెక్టు పనులు చేసుకుంటూ పోలీసుల కాపలాతో ప్రాజెక్టు పనులు చేసుకునే దుస్థితి ఏర్పడిందని , కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఇవ్వాల రైతులపాలిట శాపంగా మారిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పై అధికారులతో మాట్లాడారు. వెంటనే గొట్టిముక్కల ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు రావల్సిన నష్ట పరిహారం ప్రభుత్వం వెంటనే చెల్లించాలిన , లేని ఎడల భారి ఎత్తున ధర్నా నిర్వహిస్తామని, ప్రాజెక్టు పనులను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. త్వరలో కలెక్టర్ తో మాట్లాడి నష్ట పరిహారం అందేవిదంగా చూస్తామని , ఈ విషయంపై చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు. వారివెంట నాయకులు మహ్మద్ ఇమ్రాన్ ఖాన్,మాతంగి జాన్, అంకురి వంశి, కళ్యాణ్ నాయక్, గణేష్ , తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్పుకు నాంది పలికేవాడు ఉపాధ్యాయుడు

మునుగోడు, మార్చి 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని పులిపలుపుల ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు చక్కగా పాఠ్యాంశాలను బోధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కల్లూరి స్వామి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు స్వపరిపాలనా దినోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుడు సమాజ మార్పుకు నాంది పలికేవాడని, విద్యార్థుల్లో ఉన్న అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని నింపేవాడన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా ప్రణాళికాబద్ధంగా చదివి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు



దేవరకొండ లలిత, పల్లెపంగి ఉష, గేర నర్సింహ, బోయపల్లి రవీందర్, పంచాయితీ కార్యదర్శి రమేష్, అంగన్‌వాటీ టీచర్లు ఈశ్వరమ్మ, ఝాన్సీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కొండమల్లేపల్లి,మార్చి 4,ప్రభాతవార్త:



మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కొండమల్లేపల్లి సెక్టార్‌లో గడితండా,దేశ్‌ముఖ్ కుంట లో ఏడబ్యూసిలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఐసిడిఎస్ సైపర్వైజర్ తిప్పరినత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ స్త్రీలు గుర్తింపు పొంది, అన్నిరంగాలలో రాణించాలని అన్నారు. స్త్రీ ఆర్థిక అసమానతలకు పురుషుడిపై ఆధారపడకూడదని , తనకు తాను ఆత్మవిశ్వాసంతో మనోబలం కలిగి ఉండాలన్నారు. ఇప్పటికి కుటుంబంలో ఆడ మగ తేడాలున్నాయని ఆడవారికి అసలైన విముకినత రావాలంటే విద్య ముఖ్యమని అన్నారు. తల్లిదండ్రులు లింగవిక్షత చూపించకుండా సమానంగా చూడాలని అన్నారు. గడితండా సర్పంచ్ ఎన్ .అంజలి, ఏడబ్యూటి ఎన్.విజయ, వార్డు సెంబర్ వ్యాలి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం.శ్రీనివాస్, ఏడబ్లూటి వై.సంతోషి,ఆశావర్కర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలని ఎంపీడీవోకు వినతి

మునుగోడు, మార్చి 4 ప్రభాతవార్త

బాటసాకుతో సాగు భూమిలో పంట నష్టానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతూ ఎంపిటిసి భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో పలువురు శనివారం ఎంపీడీవో జానయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కిష్టాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 2016లో దళితులకు మూడెకరాల భూ పంపిణీలో భాగంగా గ్రామంలోని 10 మంది వ్యక్తులకు సర్వే నెంబర్ 292, 293, 294, 295, 296లలో గత భూమి మూడెకరాల చొప్పున లబ్ధిదారులకు పంపిణీ చేశారన్నారు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన రైతుల నుండి 30 ఎకరాల భూమిని ఎకరాకు రూ. 3.98 లక్షలతో ప్రభుత్వం సేకరించి పంపిణీ చేసిందన్నారు. అయితే సాగు భూమిలోకి వెళ్లేందుకు అప్పుడు భూములు విక్రయించిన రైతులు బాటతో సహా విక్రయించారని, గతం నుండే విక్రయించిన భూమిలో



నుండే తమ వ్యవసాయ భూమికి బాట ఉందని పైర్లను ధ్వంసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని లబ్దిదారులు వినతిపత్రంలో పేర్కొన్నారు. తక్షణమే సమస్యపై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోయ లింగస్వామి, లక్ష్మమ్మ, రాములమ్మ, కవిత, సునీత, వసుపతి, పద్మ, కళమ్మ, లక్ష్మీదేవమ్మ, కిష్టమ్మ, భిక్షమ్మ

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

చిట్యాల రూరల్, మార్చి 4 ప్రభాతవార్త

చిట్యాల మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించి తమ పాత్రలను చక్కగా పోషించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన వారికి ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నర్సింగరావు, సర్పంచ్ రత్నం



పుష్పమ్మ నర్సింహ, ఎంపిటిసి దుబ్బ పద్మ కుమారస్వామిల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్‌రావు, రాంరెడ్డి, శ్రీనివాస్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా స్వపరిపాలనా దినోత్సవం



చిట్యాల రూరల్, మార్చి 4 ప్రభాతవార్త

వెలిమినేడు ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులు, ప్రజాప్రతినిధులు, అనధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఉత్తమ ప్రతిభను కనబర్చినర వారికి ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సామల లింగయ్య, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, ఎంపిటిసి దేశబోయిన స్వరూపా నర్సింహ, ఎస్ఎంసి చైర్మన్ కొరగాని రామచంద్రల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు గరిషె అంజయ్య, చంద్రకళ, జ్యోతి, రజిత తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ సందర్భంగా 100 ఆరోగ్య మహిళా కేంద్రాల ప్రారంభం

## రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

మహిళలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తుగా పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించేందుకు ప్రభుత్వం మార్చి 8న మహిళా దినోత్సవం నాడు వంద ఆరోగ్య మహిళ కేంద్రాలను ప్రారంభిస్తుందని, ప్రతి మంగళవారం ఈ కేంద్రాలలో మహిళలకు పరీక్షలు నిర్వహించి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శనివారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారిలతో కలిసి ఆరోగ్య మహిళ, సిపిఆర్ శిక్షణ, కంటి వెలుగు, వడ్డీ లేని రుణాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, ఇటీవల






కాలంలో రాజేంద్రనగర్‌లో ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ సిపిఆర్ నిర్వహించడం వల్ల రాజశేఖర్ అనే వ్యక్తి ప్రాణాలు కాపాడటం జరగిందని, కరోనా తరువాత కారణాలు తెలియకుండా వయస్సుతో నిమిత్తం లేకుండా చాలా మంది అకస్మికంగా గుండెపోటు వచ్చి చనిపోతున్నారని, ఇటీవల అదిలాబాద్ జిల్లాలో 19 సంవత్సరాల యువకుడు పెళ్ళి వేడుకలో మరణించారని, సిపిఆర్ చేయడం వల్ల అకస్మికంగా గుండె పోటు వచ్చే వారిలో 50శాతం మంది ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. వైద్య శాఖ అంచనా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 24వేల మంది అకస్మికంగా గుండెపోటుతో చనిపోతున్నారని వీరిలో సగం మందిని కాపాడే అవకాశం సిపిఆర్ ద్వారా లభిస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల మందికి సిపిఆర్ శిక్షణ అందించాలని, హెల్త్ వర్కర్స్, స్వశక్తి మహిళా సంఘాలు, ఆర్టిసి సిబ్బంది, పోలీస్ సిబ్బంది, షాపింగ్‌మాల్స్, అపార్ట్మెంట్ నిర్వాహకులు, టీచర్స్ మొదలగు వివిధ వర్గాల ప్రజలకు శిక్షణ అందించడం జరుగుతుందని ప్రతి జిల్లాలో మార్చి 13 నుంచి సిపిఆర్ శిక్షణ అందించేందుకు ప్రతి జిల్లాలకు 5 నుంచి 7 మాస్టర్ ట్రెయినర్స్‌ను అందుబాటులో ఉంచి ప్రతి రోజు కనీసం 300 మందికి శిక్షణ అందించేలా కలెక్టర్‌లు పర్యవేక్షణ చేయాలని, జిల్లాలో మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1200 ఆరోగ్య కేంద్రాలలో ఏఈడి యంత్రాలను 18కోట్లు ఖర్చు చేసి ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 63.82 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి 11.42లక్షల మందికి రీడింగ్ కళ్ళాద్దాల పంపిణీ, 8.02లక్షల మందికి ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలను సకాలంలో పంపిణీ చేయాలని కలెక్టర్‌లు ప్రతి రోజు వీటిని పర్యవేక్షించాలని, ప్రతిరోజు ప్రతి శిభిరానికి కనీసం 100 మంది వచ్చేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని మంత్రి తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 100 ఆరోగ్య కేంద్రాలలో ముందస్తుగా ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని భవిష్యత్తులో వీటిని మరింత విస్తరిస్తామని మంత్రి హరీష్‌రావు తెలిపారు. 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దావఖానాలో మహిళలకోసం ప్రత్యేక క్లీనిక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ క్లీనిక్‌లో మహిళలకు 8 ప్యాకేజీలలో 57రకాల పరీక్షలను చేయడం జరుగుతుందని ప్రాథమిక డయాగ్నొస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, వెయిట్ మేనేజ్మెంట్, మైక్రో న్యూట్రీషియన్ డెఫిషియన్స్, సెక్సువల్ ట్రాన్స్ మిటెడన ఇన్ఫెక్షన్, పిసిఓడి, రుతుస్రావ సమస్యలు, ఇన్ ఫెర్టిలిటీ మెనేజ్మెంట్, మెనోపాజ్ మేనేజ్మెంట్, ఐవి, యూటిఐ అండ్ పెల్విన్ ఇన్ ఫ్లమెంటరి డిసిజెస్ వంటి అంశాలు పరీక్షంచడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో26 జిల్లాలో తెలంగాణ డయాగ్నస్టిక్ అందుబాటులో ఉన్నాయని ఏప్రిల్ చివరి నాటికి మరో 7 జిల్లాలో ఏర్పాటవుతాయని అప్పటి వరకు సమీప జిల్లాకు లింక్ చేశామని, శాంపిల్ ఇతర జిల్లా కేంద్రాలకు తరలించేందుకు అధనపు వాహనాలు సిద్దం చేయాలని మంత్రి సూచించారు. మహిళా దనోత్సవం నాడు 2 సంవత్సరాల పెండింగ్ వడ్డీ లేని రుణం బకాయిలు రూ. 650కోట్ల నిధులు విడుదల చేయడం జరుగుతుందని జిల్లా స్థాయి వేడుకలలో గ్రామీణ సంఘాలకు మెప్మా సంఘాలకు చెక్‌లు అందించాలని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. శాంతి కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ఉత్తర్వు సంఖ్య 58 ప్రకారం ఆమోదించిన దరఖాస్తులను ఇంటి పట్టాలను మార్చి 15 నాటికి పూర్తి చేయాలని సిఎస్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59,76 ప్రకారం ఆమోదించిన దరఖాస్తుల నుంచి ప్రత్యేక మానిటరింగ్ చేసి రుసుము చెల్లించేలా చర్యలు తీసుకోవాలని క్రమబద్ధికరణ రుసుము చెల్లించిన తరువాత వెంటనే పట్టాల పంపిణీ జరగాలని ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి కావాలని అన్నారు. పట్టణాల నిర్మాణం పూర్తి చేసిన డబులన బెడ్‌రూమ్ ఇండ్ల కోసం గతం వారం రోజులలో లబ్దిదారుల ఎంపికలో మంచి పురోగతి ఉందని మరో 10వేలకు పైగా లబ్దిదారులను ఎంపిక చేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్‌లు ప్రత్యేక చొరవ తీసుకొని వారం రోజుల్లో లబ్దిదారులను ఎంపిక చేసి వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సిఎస్ అన్నారు. పోడు భూముల పంపిణీకి సంబంధించిన జిల్లా స్థాయి కమిటి వద్ద పెంగింగ్‌లో ఉన్న దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని జిల్లాలో ఆమోదించిన పోడు పట్టా వివరాలను డౌన్‌లోడ్ చేసి ఒకసారి సరి చూసుకొని పట్టా పాస్ పుస్తకాలు ముద్రణ ప్రక్రియ వేగవంతం చేయాలని సిఎస్ సూచించారు. ఆయిల్‌పామ్ సాగు క్రింద ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలున మార్చిలోగా పూర్తి చేయాలని జిల్లాలో ఎంపిక చేసిన భూములలో వెంటనే ఆయిల్‌పామ్ మొక్కలు నాటాలని సంబంధిత భూములలో డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిఎస్ అన్నారు. తెలంగాణకు హరితహారం క్రింద వచ్చే సీజన్‌లో నాటే మొక్కలు స్థానికంగా నర్సరీ నుంచి సిద్ధం చేసుకోవాలని, రాబోయే 3 నెలలు మొక్కలు సంరక్షణకు ప్రత్యేక కార్యచరణ అమలు చేయాలని సిఎస్ అన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డ, ఎస్.పి. అపూర్వరావు, అధనపు ఎస్పి కె.ఆర్.కె ప్రసాద్‌రావు, జిల్లా రెవిన్యూ అడిషినల్ కలెక్టర్ భాస్కర్‌రావు, జెడ్.పి.సి.ఈ.ఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.వి.రమణాచారి, గృహ నిర్మాణ పి.డి.రాజ్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

---

# భారీ మెజార్టీతో గెలవబోతున్నాం

## -రాబోయే రోజుల్లో పార్టీలో భారీగా చేరికలు

*గుండాల, ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులు ... శ్రీయాదగిరి లక్ష్మీనరసింహస్వామి దీవెనలతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మరో మారు మనం భారీ మెజార్టీతో గెలవబోతున్నామని కార్యకర్తల మధ్య డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కుండబద్దలు కొట్టి చెప్పారు. దీంతో కార్యకర్తల్లో కొండంత మనోధైర్యం నింపినట్లయ్యింది. ఇదిలా ఉంటే దళిత బంధు, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల మంజూరులో జరుగుతున్న జాప్యంతో ప్రజల్లో కొంత అసంతృప్తి వ్యక్తం అవుతున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దాన్ని అధిగమించేందుకు పక్కా ప్రణాళికలతో మరో నెల రోజులు ప్రజల ముందుకు వచ్చే అవకాశం పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఇటీవల కొంతమంది బిఆర్ఎస్ నాయకులు అసంతృప్తితో ఉండి అటు బిజేపీ నేతలతో ఇటు కాంగ్రెస్ నేతలతో రాయభారం నడుపుతున్నట్లు తెలిసింది. దీన్ని తిప్పికొట్టేందుకు ఆయన తన రాజకీయ అనుభవాన్ని ఉపయోగిస్తూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి భారీగా గండి కొట్టించేందుకు పక్క స్కెచ్ వేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. మరో రెండు, మూడు రోజుల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఇటీవల బిజేపీలో చేరిన నేతలతో కొంతమంది బిఆర్ఎస్ నాయకులు వ్యక్తిగతంగా కలుస్తున్నారన్న సమాచారం తెలుసుకుని తనకు నమ్మిన వ్యక్తుల ద్వారా ఎవరెవ్వరూ, ఏ వ్యక్తుల ద్వారా ఎక్కడెక్కడ కలుస్తున్నారో పూర్తి వివరాలను సేకరించిన పనిలో మరింత నిమగ్నమైనట్లు సమాచారం. దీనికి తోడు సంస్థ గతంగా బిఆర్ఎస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ క్యాడర్‌కు చేరువయ్యేందుకు పక్కా ప్రణాళికలతో నిత్యం నియోజకవర్గంలో అటు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి, ఇటు ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పర్యటనలు చేస్తూ క్యాడర్‌ర్‌కు చేరవయ్యేందుకు పక్కా ప్రణాళికలతో నిత్యం నియోజకవర్గంలో పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధులు ఎక్కడైనా సంతృప్తితో ఉన్నట్లు సమాచారం తెలిస్తే చాలు తానే స్వయంగా రంగంలోకి దిగుతూ వారి సమస్యలను సావధానంగా వింటూ సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు కదులుతున్నారు. ఇదిలా ఉండగా ప్రతిపక్ష పారీటలో ఉండి చురుకైన పాత్ర పోషిస్తున్న సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులను తమ వైపు తిప్పుకునేందుకు మహేందర్‌రెడ్డి తనదైన శైలిలో ముందుకు కదులుతున్నారు. . ఈ



అవకాశం పూర్తిగా అనుకూలంగా మారితే గత ఎన్నికలలో వచ్చిన మెజార్టీని మించి మరింత మెజార్టీ పెరిగే అవకాశాలు లేకపోలేదు. గతంలో ఏ మండలంలోని అయితే తక్కువ మెజార్టీ వచ్చిందో ఆ మండలంపై గొంగిడి దంపతులు ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల వారీగా సమీకరణలో సేకరిస్తున్నారు. ఎక్కడ ఏ అఅభివృద్ధి పని చేస్తూ వచ్చే ఎన్నికల్లో తనకు కలిసి వస్తుందో గుర్తించి సదరు వివరాలను సేకరిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ దశలో తనకు తోడుండి తనతో పాటు ముందకు సాగిన క్యాడర్‌ను తిరిగి తన వైపు రప్పించుకునేందుకు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి నేరుగా రంగంలోని దిగి వారితో మాట్లాడుతున్నట్లు సమాచారం. ప్రతిపక్షాల ఎత్తులకు పై ఎత్తులు వేసేందుకు ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ వ్యవస్థల ద్వారా సమాచారిన్న తెలుసుకుంటూ ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా ముందుకు పోయేందుకు మరో ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది. ముఖ్యమంత్రితో ఇతర రాష్ట్ర మంత్రులతో ఉన్న సత్సంబంధాలను ఎమ్మెల్యే ఉపయోగించి నియోజకవర్గ అభివృద్ధి నిధులు మంజూరు చేయించుకునేందుకు అందుకు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ఎక్కడ ఏ గ్రామంలో ఏ పేదవారు చనిపోయిన పార్టీల తారతమ్యం లేకుండా ఆర్థిక సాయం అందించాలని ఆయా మండలాల పరిధిలోని ముఖ్యనేతలకు మహేందర్‌రెడ్డి సూచించారు.